

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 224 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 16 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# మంత్రి లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ

విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. కాగా.. గత రోజులుగా మంచు ఫ్యామిలీలో జరిగిన పరిణామాలు తీవ్ర రచ్చకు దారి తీసిన విషయం తెలిసిందే.

మోహన్ బాబు తనయులు మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది.



చిత్తూరు, : హీరో మంచు మనోజ్ బుధవారం నారావారిపల్లెకు చేరుకున్నారు. విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. కాగా.. గత రోజులుగా మంచు ఫ్యామిలీలో జరిగిన పరిణామాలు తీవ్ర రచ్చకు దారి తీసిన విషయం తెలిసిందే. మోహన్ బాబు తనయులు మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. నిన్నటి నుంచి మోహన్ బాబు కాలేజీ వద్ద, నారావారిపల్లె వరకు మిగతా 2లో

## అప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ గుర్తు చేసుకోవాలి



**దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

**ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.**

దిల్లీ: దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన మిగతా 2లో

నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్..

# జాతికి అంకితం చేసిన మోదీ

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి.

అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు.

ముంబయిలోని నేవల్ డాక్యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు.



ముంబయి: భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. మిగతా 2లో

# చిన్న గ్రూపులుగానే దాడులు చేయండి



రష్యా తరఫున ఉక్రెయిన్‌పై యుద్ధం చేసేందుకు బరిలోకి దిగిన ఉత్తర కొరియా సైనికులకు వారి దేశం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందుతున్నాయి.

రష్యా తరఫున ఉక్రెయిన్‌పై యుద్ధం చేసేందుకు బరిలోకి దిగిన ఉత్తర కొరియా సైనికులకు వారి దేశం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందుతున్నాయి.దీనికి సంబంధించిన పత్రాలను ఇటీవల ఉక్రెయిన్ దళాలు స్వాధీనం చేసుకొని.. కొన్నింటిని 'రేడియో ఫ్రీ ఆసియా'కు చూపించాయి. తమ ప్రభుత్వం నుంచి వచ్చిన మౌఖిక ఆదేశాలను వారు పత్రాలపై రాసుకొన్నట్లు భావిస్తున్నారు. మిగతా 2లో

# ఎట్టకేలకు దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్ట్

మార్షల్ లాను ప్రకటించి పీకల మీదికి తెచ్చుకున్న యూన్ సుక్ యోల్

ఈ తెల్లవారుజామున అరెస్ట్ చేసిన అధికారులు

అరెస్ట్ అయిన తొలి సిట్టింగ్ అధ్యక్షుడిగా యూన్ రికార్డు



అభిశంసనకు గురైన కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టయ్యారు. గతేడాది డిసెంబర్ 3న మార్షల్ లా ప్రకటించి చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలపై మిగతా 2లో

# రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన



- తీవ్రంగా గాయపడిన ఆఫీసు సిబ్బంది
- గుంటూరులోని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే , వైఎస్సార్‌సీపీ నేత నంబూరు శంకరరావు కార్యాలయంపై రాత్రి 7 గంటల సమయంలో కంభంపాడు గ్రామానికి చెందిన కొందరు విచక్షణారహితంగా దాడి చేశురు.
- ఒక్కసారిగా శంకరరావును, ఆయన కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ రెచ్చగొట్టే ప్రయుత్నం చేశారు.

గుంటూరు : గుంటూరులోని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే , మిగతా 2లో

**కనుమ పండుగను పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు.**

**కనుమ పండుగ మీ కుటుంబంలో సంతోషం నింపాలన్న చంద్రబాబు**

**పశువులను పూజించే పండుగ కనుమ అన్న లోకేశ్**

**కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేస్తున్నారు**

**వైసీపీ నేతలు బురదచల్లే కార్యక్రమాలు మానుకోవాలని హితవు**

**సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని వెల్లడి**

**ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యం వైపు చూస్తున్నాయని అన్నారు.**

**రాష్ట్రంలో సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని తెలిపారు.**

**ఏపీలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు.**

**రాష్ట్రంలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని స్పష్టీకరణ**

**జర్నలిస్ట్ గోపాల ప్రసాద్ మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం**

# సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టా

**కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనది**

**కనుమ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, లోకేశ్**

సీ ని య ‌ ర్

పాత్రికేయులు గోశాల ప్రసాద్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా విడివిడిగా ప్రత్యేక ట్వీట్లు చేశారు. సీఎం చంద్రబాబు.. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా సేవలందించి సమాజ హితం కోసం పాటుపడిన గోశాల ప్రసాద్ విచారకరమని అన్నారు. అలాగే గత ప్రభుత్వ విధ్వంసకర పాలనపై దైర్యంగా గళమెత్తిన ప్రసాద్ లోతైన విశ్లేషణలతో తనదైన ముద్ర వేస్తూ ప్రజాపక్షాన పనిచేసారని కొనియాడారు. ఇక ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే నారాలోకేష్ స్పందిస్తూ.. గోశాల ప్రసాద్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని, నాలుగు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ అందరికీ సుపరిచితులని తెలిపారు. అలాగే టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన విశ్లేషణలతో గత ప్రభుత్వ విధ్వంస విధానాలను తీవ్రంగా నిరసించారని, ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి కృషిచేశారని కీర్తించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరకుంటూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఎక్స్ లో రాసుకొచ్చారు.



సీనియర్ పాత్రికేయులు గోశాల ప్రసాద్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా విడివిడిగా ప్రత్యేక ట్వీట్లు చేశారు. మిగతా 2లో

## మోహన్ భగవత్ టెర్రరిస్టులా మాట్లాడుతున్నారు



- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- అయోధ్య రామమందిర ప్రతిష్టాపన రోజే నిజమైన స్వాతంత్ర్యం పొందామని అన్నారు.
- దీంతో ఆయన వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపిన మంత్రి పొన్నం



- హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన తెలిపారు.
- జాతర సందర్భంగా కొందరు పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు సరిగా చేయకుండా నిర్లక్ష్యం వహించారని పలువురు భక్తులు ఫిర్యాదు చేశారు.

హన్మకొండజిల్లా: హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన తెలిపారు. మిగతా 2లో

## టీజీ ఎప్‌సెట్ తేదీలు ఖరారు.. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు



Telangana Council of Higher Education
(A Statutory Body of the Government of Telangana)
Opp: Mahavir Hospital, Mahavir Marg, Masabtank, Hyderabad- 500028.
Ph : 040-35175435
Website: www.tgche.ac.in, E-mail: secretary@tgche.ac.in, secretarytgche@gmail.com

PROF. SRIRAM VENKATESH
SECRETARY

15th January 2025

PRESS NOTE

Schedule of TG Common Entrance Tests-2025 (TG CETs-2025)
For admissions into Professional Courses

Prof. V. Balakista Reddy, Chairman, TGCHE, the Competent Authority has announced the following dates for conduct of Computer Based Tests (CBTs) of TG Common Entrance Tests (TG CETs-2025) to be conducted for the academic year 2025-26 in the State of Telangana.

Schedule of Computer Based Tests (CBTs)

| S. No | Name of the CET | Course | Conducting University | Date(s) of Test |
|---|---|---|---|---|
| 1. | TG EAPCET | B.E, B.Tech, B.Pharm, B.Plg, Pharm-D | JNTUH | 29th & 30th April 2025 (Agriculture & Pharmacy) 2nd to 5th May 2025 (Engineering) |
| 2. | TG ECET | 2nd year lateral entry into B.E, B.Tech, B.Pharm | Osmania | 12th May 2025 |
| 3. | TG Ed.CET | B.Ed | Kakatiya | 1st June 2025 |
| 4. | TG LAWCET | 3 year and 5 year LLB | Osmania | 6th June 2025 |
| 5. | TG PGLCET | LLM | | |
| 6. | TG ICET | MBA & MCA | MGU | 8th & 9th June 2025 |
| 7. | TG PGECET | ME, M.Tech, M.Pharm M.Plg,M.Arch.&Pharm-D(PB) | JNTUH | 16th to 19th June 2025 |
| 8. | TG PECET | U.G.D.P.Ed & B.P.Ed | Palamuru | 11th to 14th June 2025 (Physical Efficiency & Skill Test) |

Detailed Notification containing schedule, eligibility to apply, registration fee payable etc., will be announced by the concerned CET Conveners in due course of time.

SECRETARY

To
All the Electronic & Print Media with a request to publish the same

తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది.

2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది.

హైదరాబాద్ : తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. మిగతా 2లో

# అందుకే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిను రేవంత్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని మండిపడ్డారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రైతు కూలీలందరికీ



అమలు చేయాలని మాజీమంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశానికి వర్చువల్ గా

హాజరైన హరీష్ రావు.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ :ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రైతు కూలీలందరికీ అమలు చేయాలని మాజీమంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

మిగతా 2లో

## చిన్న గ్రూపులుగానే దాడులు చేయండి

మొదటి పేజి తరువాయి

వీటితోపాటు వారి కుటుంబసభ్యుల ఫొటోలను గుర్తించారు. తాము చూసుకోవడానికి వీలుగా వాటిని తెచ్చుకొన్నట్లు భావిస్తున్నారు. న్యూయార్క్‌లో పనిచేసే కొరియా డెస్క్ డైరెక్టర్ లీ సియోంగ్‌మిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియా సైన్యంలో అంతర్గత పరిస్థితులను తెలిపే కీలక పత్రాలుగా అవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ పత్రాల్లో ఆ దేశానికి చెందిన 94వ బ్రిగేడ్ యుద్ధ అనుభవం, పాఠాలు ఉన్నాయి. పెద్దపెద్ద బృందాలుగా ఏర్పడి దాడులు చేయొద్దని వాటిల్లో స్పష్టంగా ఉంది. ఇద్దరు లేదా ముగ్గురు సైనికులు గ్రూప్‌గా ఏర్పడి ఆపరేషన్లు నిర్వహించాలని స్పష్టంగా ఉంది. ఇలా చేస్తే ప్రత్యర్థి శతఘ్ని దళాల ప్రభావం గణనీయంగా తగ్గిపోతుందని అందులో వివరించారు. పోరాటం జరుగుతున్న వేళ సహచరులు గాయపడినా పట్టించుకోవద్దని.. ముందుకే వెళ్లాలని వాటిల్లో ఉన్నాయి.బందీలుగా మారడం కంటే.. ఆత్మాహుతి దాడులను మార్గంగా ఎంచుకొంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనను ఉక్రెయిన్ స్పెషల్ ఆపరేషన్ ఫోర్స్ దళాలు బయటపెట్టాయి. కర్స్క్ రీజయన్‌లోని మంచు భూముల్లో ఆ దళాలు మృతదేహాల కోసం గాలిస్తున్నప్పుడు ఇలాంటి ఘటనలు చోటుచేసుకొంటున్నాయి. ఒకచోట దాదాపు డజను మంది ఉత్తర కొరియా సైనికుల మృతదేహాలు కనిపించాయి. ఉక్రెయిన్ దళాలు అక్కడికి వెళ్లి పరిశీలించగా.. వారిలో ఒకరు జీవించే ఉన్నట్లు గుర్తించారు. అతడు కీవ్ బలగాలు దగ్గరకు వచ్చినపుడు చేతిలోని గ్రనేడ్‌ను పేల్చుకొని ఆత్మహుతికి పాల్పడ్డాడు. రష్యా కోసం ఉక్రెయిన్ దళాలు ఏ స్థాయిలో పనిచేస్తున్నాయనే విషయాన్ని ఈ ఘటన చెబుతోంది.ఉ.కొరియా సైనికులు బందీలుగా మారకుండా చూసుకోవాలని స్పష్టంగా చెప్పి బ్రెయిన్ వాష్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఆత్మాహుతి దాడులు కీవ్‌కు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. ఆత్మహత్య చేసుకోవడం తమ దేశ సైనికులు చేసే పనే అని ఉ.కొరియా నుంచి 2022లో పారిపోయి వచ్చిన కిమ్ అనే యువకుడు వెల్లడించాడు. అతడు ఉత్తర కొరియా సైన్యం కోసం రష్యాలో దాదాపు ఏడేళ్లపాటు పనిచేశాడు. కుటుంబాలను వదిలివచ్చే యువకులంతా కిమ్ జోంగ్ ఉన్ కోసం ప్రాణాలు వదిలేందుకు సిద్ధపడినవారేనని అతడు ఓ ఆంగ్ల వార్తా సంస్థకు తెలిపాడు. అంతేకాదు.. యుద్ధ బందీలుగా దొరికిన వారిని ఉత్తర కొరియాలో ద్రోహులుగా చూస్తారు.

## ఎట్టకేలకు దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్ట్

మొదటి పేజి తరువాయి

బుధవారం అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. కొన్ని వారాలుగా ఆయన తన హిల్‌సైడ్ రెసిడెన్స్‌లో ప్రైవేటు సెక్యూరిటీని పెట్టుకుని నివసిస్తున్నారు. నేడు అక్కడే ఆయనను అరెస్ట్ చేసిన అధికారులు ఇంటి నుంచి భారీ భద్రత మధ్య తీసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాకెక్కాయి. ఈ తెల్లవారుజామున యాన్ ఇంటికి దాదాపు 3 వేల మందికిపైగా పోలీసులు, అవినీతి నిరోధక విచారణాధికారులు చేరుకున్నారు. ఈ క్రమంలో యాన్‌ను అదుపులోకి తీసుకోకుండా ఆయన మద్దతుదారులు నిలువరించే ప్రయత్నం చేశారు. యాన్‌ను అక్రమంగా అదుపులోకి తీసుకోవడంతోపాటు బహిరంగంగా అవమానిస్తున్నారంటూ అధికారులతో ఆయన లాయర్లు వాగ్వివాదానికి దిగారు. కాగా, అధికారంలో ఉన్న దక్షిణ కొరియా అధ్యక్షుడిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి.అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలలో ఒకటైన దక్షిణ కొరియాలో అధ్యక్షుడు యాన్ అకస్మాత్తుగా ప్రకటించిన మార్షల్ లా ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. దేశంలో రాజకీయ గందరగోళానికి గురిచేసింది. దీంతో డిసెంబర్ 14న చట్ట సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేసి పదవి నుంచి అభిశంసించారు.

## మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపిన మంత్రి పొన్నం

మొదటి పేజి తరువాయి

జాతర సందర్భంగా కొందరు పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు సరిగా చేయకుండా నిర్లక్ష్యం వహించారని పలువురు భక్తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని వీరభద్రస్వామి ఆలయ కమిటీ మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. దీంతో అలిగిన మంత్రి పోలీసు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఆలయ గెస్ట్‌హౌజ్ వద్ద నేలపై కూర్చొని అధికారుల తీరుపై నిరసన తెలిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలోనూ మోకాళ్లపై నిలబడి తన అసహనాన్ని వెల్లడించారు. కాగా,హైదరాబాద్ ఇంఛార్జ్‌గా మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ గతేడాది హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాల సందర్భంగా బల్కంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో అధికారులపై అలిగి గుడిలోనే బైఠాయించారు.తనకు, జీహెచ్ఎంసీ మేయర్‌కు ప్రోటోకాల్ పాటించలేదని అధికారులపై తన నిరసనను తెలిపారు. అనంతరం అధికారులు బుజ్జగించిన తర్వాత పొన్నం అలకవీడడం గమనార్హం. సొంత హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొత్తకొండ జాతరలోనూ తాజాగా పొన్నం అధికారులపై బహిరంగంగానే తన అసహనాన్ని తెలపడం చర్చనీయాంశమైంది.

## టీజీ ఎప్‌సెట్ తేదీలు ఖరారు..
## మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

మొదటి పేజి తరువాయి

2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది.బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు.టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.ఈ ఏడాది తెలంగాణ కామన్ ఎంట్రన్స్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం(జనవరి15) ఒక ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 29, 30 న అగ్రికల్చర్, ఫార్మసీ మే 2 నుంచి 5వరకు ఇంజనీరింగ్, మే 12న ఈ సెట్, జూన్ 1న ఎడ్ సెట్,జూన్ 6న లా సెట్, పీజీ ఎల్.సెట్‌జూన్ 8,9 న ఐసెట్,జూన్ 16 నుంచి 19 వరకు పీజీ ఈసెట్,జూన్ 11 నుంచి 14 వరకు పీ సెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు జేఎన్‌టీయూ(హెచ్),ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలు కన్వీనర్‌లుగా వ్యవహరించనున్నాయి. పలు ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశానికి ఈ పరీక్షలు ప్రతి ఏటా నిర్వహిస్తారు.

## మోహన్ భగవత్
## టెర్రరిస్టులా మాట్లాడుతున్నారు

మొదటి పేజి తరువాయి

ఇటీవల మోహన్ భగవత్ ఓ సమావేశంలో మాట్లాడుతూ.. అయోధ్య రామమందిర ప్రతిష్టాపన రోజే నిజమైన స్వాతంత్ర్యం పొందామని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇందులో భాగంగా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందిస్తూ..మోహన్ భగవత్ టెర్రరిస్టులా మాట్లాడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరు చేస్తున్న దేశద్రోహ వ్యాఖ్యలను ప్రజలు గమనించాలని కోరారు. అలాగే బీజేపీ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎలాంటి పోరాటాలు చేయలేదని, అందుకే 1947 లో కాకుండా రామ్ మందిర్ కట్టినప్పుడు ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని మాట్లాడుతున్నారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర మండిపడ్డారు.

## రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన

మొదటి పేజి తరువాయి

వైఎస్సార్‌సీపీ నేత నంబూరు శంకరరావు కార్యాలయంపై రాత్రి 7 గంటల సమయంలో కంభంపాడు గ్రామానికి చెందిన కొందరు విచక్షణారహితంగా దాడి చేశారు. ఒక్కసారిగా శంకరరావును, ఆయన కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ రెచ్చగొట్టే ప్రయుత్నం చేశారు. కార్యాలయంలోనే ఉన్న కార్యకర్త నరేంద్రపై విచక్షణ రహితంగా కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కార్యాలయం ఆవరణలో ఉన్న ఫ్లెక్సీలను చించివేసి శంకరరావు , ఆయన సతీమణిపై దుర్భాషలాడుతూ తీవ్రంగా భయభ్రంతులకు గురిచేశారు.ఈ విషయమై శంకరరావు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తీవ్రంగా గాయపడిన నరేంద్రను గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. కావాలనే దాడులకు పాల్పడ్డారని ఇకపై ఇలాంటివి సహించేదే లేదన్నారు. ఇదిలా ఉండగా, పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో అధికారంలోకి రాకముందు నుంచి తెలుగుదేశం అరాచాకాలకు అడ్డు లేకుండాపోయింది. పెదకూరపాడు నియోజకవర్గ సీటు దక్కించుకున్న భాష్యం ప్రవీణ్ గెలిచిన తరువాత పెద్ద ఎత్తున , ఇసుక మాఫియా నడుపుతూ ప్రత్యర్థిపై దాడులకు పురిగొలుపుతున్నారు.

## అప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ గుర్తు చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడించడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. దిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు. భాజపాను ఓడించడమే తమ లక్ష్యమన్నారు.తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. "ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన సమయంలో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట అవి భాజపాతో పోటీపడాలని..ఇతరులు కలగజేసుకోకూడదని నిర్ణయించాం. అదే విధంగా దిల్లీలో భాజపాను ఆప్ ఓడించగలదని నమ్ముతున్నాం కాబట్టి వారికి మద్దతివ్వాలనుకుంటున్నాం" అని అభిషేక్ పేర్కొన్నారు. ఇతర పార్టీ నేతలుసైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.లోక్‌సభ, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయం పాలవ్వడంతో కూటమి నేతలకు కాంగ్రెస్‌పై విశ్వాసం సన్నగిల్లినట్లు సమాచారం. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం

# సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టా

మొదటి పేజి తరువాయి

సీఎం చంద్రబాబు.. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా సేవలందించి సమాజ హితం కోసం పాటుపడిన గోశాల ప్రసాద్ విచారకరమని అన్నారు. అలాగే గత ప్రభుత్వ విధ్వంసకర పాలనపై ధైర్యంగా గళమెత్తిన ప్రసాద్ లోతైన విశ్లేషణలతో తనదైన ముద్ర వేస్తూ ప్రజాపక్షాన పనిచేసారని కొనియాడారు. ఇక ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే నారాలోకేష్ స్పందిస్తూ.. గోశాల ప్రసాద్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని, నాలుగు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ అందరికీ సుపరిచితులని తెలిపారు. అలాగే టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన విశ్లేషణలతో గత ప్రభుత్వ విధ్వంస విధానాలను తీవ్రంగా నిరసించారని, ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి కృషిచేశారని కీర్తించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరకుంటూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఎక్స్ లో రాసుకొచ్చారు.కనుమ పండుగను పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. "రాష్ట్ర ప్రజలందరికి కనుమ పండగ శుభాకాంక్షలు. కమ్మని విందుల కనుమ పండుగ మీ కుటుంబంలో సంతోషం నింపాలి. వ్యవసాయదారుల జీవితాలతో విడదీయరాని అనుబంధం పెనవేసుకొన్న పశు సంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని కనుమ పండుగ మనకు బోధిస్తుంది. కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనది. ఆ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కమారు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను" అని ట్వీట్ చేశారు. "తెలుగు ప్రజలందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు. అన్నదాతలకు అత్యంత ప్రీతిపాత్రమైనది కనుమ. రైతన్నలు ఏడాది పొడవునా తమ కష్టంలో పాలుపంచుకునే పశువులను పూజించే పండుగ కనుమ. మీ ఇల్లు ధాన్యరాశులతో నిండుగా, పాడిపంటలతో పచ్చగా, ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబసభ్యులంతా కలిసి గొప్పగా జరుపుకోవాలి. ఈ కనుమ పండుగ మీ అన్ని ప్రయత్నాలలో విజయాన్ని, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు" అని తెలిపారు.సీఎం చంద్రబాబు నారావారిపల్లెలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తమ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎక్కడైనా, ఎవరితోనైనా చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు. కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "సోషల్ మీడియాలో ప్రభుత్వంపై బురదజల్లుతు న్నారు. వైసీపీ హయాంలో రూ.9 వేల కోట్ల నిధులను అనవసరంగా విద్యుత్ కోసం కట్టబెట్టారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పుడు మాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తారా? అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన ప్రతి లెక్క పక్కాగా ఉంది. మేం నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యం వైపు చూస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని తెలిపారు. ఏపీలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రకృతి సాగుద్వారా ఆహార ఉత్పత్తులకు మంచి ధర వస్తుందని అన్నారు. టెక్నాలజీ ద్వారా... మనం తినే ఆహార నాణ్యతను తనిఖీ చేసుకునే అవకాశం వచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన బాగా పెరిగిందని, ఆహార అలవాట్లు వేగంగా మారిపోతున్నాయని అన్నారు. ప్రస్తుతం సాగు విధానంలో పెనుమార్పులు వస్తున్నా యని... చిరుధాన్యాలు, పండ్ల సాగు పెరుగుతోందని వివరించారు. చీడపీడల నుంచి పంటలను రక్షించుకునే పద్ధతులు మారాయని తెలిపారు. మామిడి పంట రక్షణకు ఆధునిక విధానాలు వచ్చాయని వెల్లడించారు. డ్రోన్ల ద్వారా చీడపీడలను గుర్తించే సాంకేతికత వచ్చిందని వివరించారు. రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ విధానాన్ని మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇక, పాల దిగుబడి పెరిగేలా చర్యలు తీసుకుంటామని, పశువులకు ఎక్కడికక్కడ షెడ్లు నిర్మిస్తామని, పశువుల మేత కోసం గడ్డి పెంచే క్షేత్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీలో మోసాలకు తావు లేకుండా టెక్నాలజీ వినియోగిస్తామని అన్నారు.

# అందుకే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారు

మొదటి పేజి తరువాయి

ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశానికి వర్చువల్ గా హాజరైన హరీష్ రావు.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే ఇందిరమ్మ రైతు భరోసా పథకానికి షరతులు విధించకుండా రైతు కూలీలందరికీ అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారుఅలాగే గుంట భూమీ ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం శోచనీయమని, రాష్ట్రంలో ఎకరంలోపు భూమి ఉన్న రైతులు 24,5700 మంది ఉన్నారని తెలిపారు. ఈ పథకంలో కోతలు లేకుండా రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అంతేగాక నియోజకవర్గానికి 3500 ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక ఎవరు చేస్తారో ప్రభుత్వం చెప్పాలని, గ్రామసభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై పూర్తికాని ఇళ్లకు కూడా నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత కోరారు. ఇక ప్రభుత్వం అమలు చేయబోయే పథకాలు పేదలకు చేసేలా ఉండాలని, ఆ దిశగా ప్రభుత్వం విధివిధానాల రూపకల్పన చేయాలని హరీష్ రావు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిను రేవంత్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డికి బెయిల్ రావడం పట్ల హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయ ప్రేరేపిత కేసుల్లో తొందరపాటు పనిచేయదని తెలంగాణ డీజీపీ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. బెయిలబుల్ సెక్షన్స్‌లో అర్ధరాత్రి అరెస్టులు చేయడం దారుణమని హరీష్‌రావు ధ్వజమెత్తారు.

### కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు..

ఇలాంటి కేసుల్లో నాయకులు చెబితే వినడం కాదు, చట్టాలకు లోబడి పని చేయాలని సూచించారు. బెయిలబుల్ కేసులని తెలిసి రాత్రంతా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. బెయిలబుల్ సెక్షన్లకు స్టేషన్ బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు అనేక సార్లు చెప్పిందని.. కానీ కావాలనే పండుగ పూట డెకాయిట్ నో, టెర్రరిస్ట్ నో అరెస్ట్ చేసినట్లుగా పెద్ద సంఖ్యలో పోలీసులు వెళ్లి అరెస్టు చేయడం దుర్మార్గమని విరుచుకుపడ్డారు. పొలిటికల్ మోటివ్ కేసుల్లో ఎలా వ్యవహరించాలో అనేదానిపై పోలీసులకు డైరెక్షన్ ఇవ్వాలని డీజీపీని కోరుతున్నానని అన్నారు. ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ పండుగ అని కూడా చూడకుండా అరెస్టులు చేయడం మానుకోవాలని సూచించారు. కౌశిక్ రెడ్డి మీద 28 కేసులు ఉన్నాయి. అరెస్టు చేయాలని అంటున్నారు. అసలు ఈ కేసులు ఎవరు పెట్టారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం రాకముందు కౌశిక్ రెడ్డి మీద ఒక్క కేసు కూడా లేదని గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది మీరు కాదా అని నిలదీశారు. 28 కేసులు మీరు పెట్టినవే కదా అని ప్రశ్నించారు. కలెక్టర్ ఆహ్వానం మేరకు కౌశిక్ రెడ్డి మీటింగ్‌కు వెళ్లారని... పిలవని పేరంటానికి ఆయన వెళ్లలేదని స్పష్టం చేశారు. మీటింగ్‌లో సభ్యుడిగా నువ్వే పార్టీ తరఫున మాట్లాడుతున్నావు అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను ప్రశ్నించాడు. ఇందులో తప్పేముందని హరీష్‌రావు అన్నారు.

రేవంత్ ప్రభుత్వానిది కక్ష సాధింపు.

ఒక కౌశిక్ రెడ్డి కాదు, ఈ రాష్ట్ర ప్రజలందరూ అడుగుతున్నారు. పార్టీ మారిన పదిమంది శాసనసభ్యులను ప్రతి ఒక్కరూ అడుగుతూనే ఉంటారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి, బీఆర్ఎస్ పార్టీ బట్టలిప్పుతా అని సంజయ్ అంటే ఎలా ఊరుకుంటారని నిలదీశారు. నువ్వే పార్టీ తరుపున మాట్లాడుతున్నావని సంజయ్‌ను అడిగారు. ఇలా ప్రశ్నించడంలో కౌశిక్ రెడ్డి తప్పేం లేదని అన్నారు. దీనికి మూడు కేసులు పెడతారా. ఒక సంఘటన మీద ముగ్గురు వేర్వేరు ఫిర్యాదులు తీసుకుని కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ కక్ష సాధింపు చర్యలకు ఇది నిదర్శనం కాదా? అని అడిగారు. ఒకే కేసులో మూడు ఎఫ్ఐఆర్‌లు పెట్టి, రాత్రంతా పోలీస్ స్టేషన్లో పెట్టడం కక్ష సాధింపే కదా అని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో రాజకీయ కుట్రలో భాగంగా పెట్టిన కేసులు ఇవని చెప్పారు. ఒక్కరోజైనా కౌశిక్ రెడ్డిని జైల్లో పెట్టాలనే పగా, ప్రతికారం, కుట్రతో చేసిన అరెస్టే తప్ప మరొకటి కాదని అన్నారు. న్యాయస్థానాల మీద తమకు నమ్మకం ఉందని... కౌశిక్ రెడ్డికి బెయిల్ ఇవ్వడం చాలా సంతోషమని చెప్పారు. ఇలాంటి చర్యలు ఇప్పటికైనా మానుకోవాలని డీజీపీని అప్పీల్ చేస్తున్నానని అన్నారు. పండుగ పూట పోలీసులను కూడా ఇబ్బందులు పెట్టడం, టెన్షన్ పెట్టడం సరికాదన్నారు. మీ కింది స్థాయి పోలీసులను, అధికారులను కూడా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చెప్పాడని ఈ రకంగా అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సంజయ్.. కౌశిక్ రెడ్డిని కూడా నెట్టారని ఆయనపై ఎందుకు కేసు నమోదు చేయలేదని హరీష్‌రావు ప్రశ్నించారు.

### తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం..

కౌశిక్ రెడ్డి మీదనే ఎందుకు కేసు నమోదు చేశారని నిలదీశారు. మీ పక్షపాత వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది పాలన పగా, ప్రతీకారంతోనే కొనసాగుతున్నదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, పోలీసులు చేయాల్సిన పని రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమని చెప్పారు. పోలీసులు తన పని తాను చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు వినియోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని.. 23శాతం క్రైమ్ రేట్ పెరిగిందని అన్నారు. %చీజ=దీ% రిపోర్టు ప్రకారం హైదరాబాద్ ఎల్లో జోన్‌లో ఉందని... ఇదే పద్ధతి కొనసాగితే హైదరాబాద్ రెడ్ జోన్‌లోకి వెళ్లే ప్రమాదముందని హెచ్చరించారు. తెలంగాణకు పెట్టుబడులు రాకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హోంమంత్రిగా కూడా ముఖ్యమంత్రినే ఉండి తన బాధ్యతలు నిర్వర్తించడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలు మానుకొని పరిపాలనపై దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. మంత్రులు, మీడియా ముందు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తానని బహిరంగంగా సంజయ్ ప్రకటించారని గుర్తుచేశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే సంజయ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే సంజయ్‌ను అనర్హుడిగా ప్రకటించే బాధ్యత స్పీకర్ మీద ఉందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఎలా అంటారని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాం..

చర్యలు తీసుకోవాల్సింది పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలపైన అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా సంజయ్‌ను తమ పార్టీలోకి తీసుకోవద్దని చెబుతున్నాడు కదా అన్నారు. ఇంతకంటే స్పీకర్‌కి ఆధారాలు ఏం కావాలన్నారు. స్పీకర్ తక్షణమే ఎమ్మెల్యే సంజయ్‌పై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపుల విషయంలో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని గుర్తుచేశారు. తెలంగాణ హైకోర్టులో అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉండటంతో ఆలస్యం అవుతుందని సుప్రీంకోర్టుకు వెళ్లామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చిందని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో తమకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామన్నారు. త్వరలోనే సుప్రీంకోర్టు నుంచి ఆదేశాలు వస్తాయని... న్యాయం నిలబడుతుందని స్పష్టం చేశారు. అనర్హత వేటు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పడుతుందని చెప్పారు. నిజాయితీ ఉంటే ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున గెలిచి సంజయ్ మాట్లాడాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# మంత్రి లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ

మొదటి పేజి తరువాయి

మంచు ఫ్యామిలికీ సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఓవైపు మనోజ్, విష్ణు ఫ్లెక్సీలు వెలిశాయి. అయితే నిన్న రాత్రికి రాత్రి మంచు మనోజ్‌కు సంబంధించి ఫ్లెక్సీలను తొలగించేశారు.సుమారు వంద వరకు ఉన్న ఫ్లెక్సీలను తొలగించేశారు. ఈ క్రమంలో మనోజ్ కాలేజ్‌కు వస్తున్నారనే సమాచారంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం నుంచి మనోజ్ పర్యటన అత్యంత ఉత్కంఠను రేపుతోంది. అయితే మంచు మనోజ్ నేరుగా నారా వారిపల్లెకు చేరుకుని నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. మరోవైపు ఈరోజు ఉదయం నుంచి మోహన్ బాబు తిరుపతి కాలేజ్ వద్ద తీవ్ర ఉద్రిక్త చోటు చేసుకుంది. మోహన్ బాబు కాలేజ్‌కు మనోజ్ వస్తారన్న సమాచారంతో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే మంచు మోహన్ బాబు, విష్ణు కాలేజ్ వద్దే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.మరోవైపు మంచు మనోజ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. శాంతి భద్రతల దృష్ట్యా మోహన్ బాబు కాలేజీలోకి అనుమతి లేదని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. న్యాయస్థానంలో కేసు ఉన్న కారణంగా కాలేజీ ప్రాంగణంలోకి మనోజ్‌కు అనుమతి లేదని కోర్టు ఉత్తర్వులు మనోజ్‌కు పోలీసులు అందజేశారు. పోలీసులు నోటీసులు ఇవ్వడంతో కాలేజీలోకి వెళ్లకుండానే మనోజ్ నారావారీ పల్లెకు చేరుకున్నారు. లోకేష్‌తో భేటీ అనంతరం తిరిగి రంగంపేటలో జల్లికట్టు జరగనున్న ప్రాంతంకీ మనోజ్ వెళ్లనున్నారు.మరోవైపు మనోజ్ కాలేజ్‌లోకి రావొద్దంటూ మోహన్ బాబు ఇప్పటికే కోర్టులో ఇంజెక్షన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు పరిగణలోకి తీసుకుని అనుమతినిచ్చింది. దీంతో మనోజ్ కాలేజ్ వద్దకు వెళ్లిన సమయంలో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. కాలేజ్‌కు ఉన్న నాలుగు గేట్ల వద్దకు మనోజ్ వెళ్లి.. అక్కడి పోలీసులతో మాట్లాడారు. వారి వద్ద నుంచి సమాచారం తీసుకున్నారు. ఈ వ్యవహారం మొత్తాన్ని తన ప్రైవేటు సెక్యూరిటీ, కెమెరామెన్‌లతో వీడియో తీయించారు మనోజ్. మనోజ్ పాటు ఆయన భార్య మౌనిక కూడా కాలేజీ వద్దకు వెళ్లారు. అయితే కాలేజ్‌లోకి అనుమతి లేకపోవడంతో అక్కడి నుంచి నారావారిపల్లెకు వెళ్లిన మనోజ్.. భార్యతో కలిసి మంత్రి లోకేష్‌ను కలిశారు.తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపించాలని అడ్వకేట్ జనరల్, సుప్రీంకోర్టు న్యాయవాది వైద్యనాథన్‌ను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీల ప్రతిపాదనకు సూచనప్రాయంగా ఒప్పుకున్నారని, నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగవద్దని మంత్రి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 811 టిఎంసిల నీటి కేటాయింపులు జరిగాయని, ఆ వాదనను తాము ఇప్పుడు ఏకీభవించడం లేదన్నారు. తెలంగాణలో నీటి లభ్యత, సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 811 టీఎంసీలు కేటాయించారని, అందులో మెజార్టీ టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఏపీలో జగన్మోహన్‌రెడ్డి తన అయిదేళ్ల పరిపాలన కాలంలో సాగునీటి రంగాన్ని పూర్తిగా అటకెక్కించడమే కాకుండా అంతర్రాష్ట్ర జల వివాదాలను జటిలం చేసి వెళ్లారు. అటు కర్ణాటక ఇటు తెలంగాణతో నెలకొన్న పరిష్కారం కాని వివాదాలు దురదృష్టం కొద్దీ కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమనే చుట్టుముడుతున్నాయి. ప్రస్తుతం విచారణ జరుపుతున్న కృష్ణ ట్రిబ్యునల్‌లో సమర్థవంతంగా వాదించేందుకు, అనువైన చర్యలు చేపట్టేందుకు తోడు అంతర్రాష్ట్ర జల వివాదాంశాలపై ఉన్నత స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించడం ఎంతైనా అవసరం. తుంగభద్ర జలాశయం పూడికతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి పోయిందని కర్ణాటక ప్రభుత్వం ఎగువ భాగంలో వరసబెట్టి రిజర్వాయర్లు నిర్మాణానికి తలపడుతోంది.

## నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్..
# జాతికి అంకితం చేసిన మోదీ

ముంబయిలోని నేవల్ డాక్యార్డ్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది.ఈసందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది" అని వివరించారు."సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు.

ఐఎన్ఎస్ సూరత్ : పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.

ఐఎన్ఎస్ నీలగిరి : పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు.

ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ : పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు

ఈ కేసులో తెలంగాణ హైకోర్టులో ఆయన వేసిన క్వాష్ పిటిషన్ తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే. దీంతో.. ఆయన హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ జనవరి 8వ తేదీన సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పీ వేశారు. అయితే అంతకు ముందే.. కేటీఆర్ గనుక సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలూ వినాలని తెలంగాణ ప్రభుత్వం ఏసీబీ తరఫున కేవియట్ పిటిషన్ వేసింది. దీంతో.. ఆ పిటిషన్‌పై ఇవాళ జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లె ధర్మాసనం ఇరువైపులా వాదనలు వింది.

### కేటీఆర్ తరుపున లాయర్ సుందరం వాదనలు

ఇది కక్ష సాధింపుతో ప్రభుత్వం పెట్టిన కేసు. తెలంగాణలో ప్రభుత్వం మారిన వెంటనే ఈ కేసు పెట్టారు. ఇది ప్రభుత్వ ప్రాజెక్ట్ అని చెప్పారు. ఈ కేసుకు అవినీతి నిరోధక చట్టం వర్తించదు. డబ్బు తీసుకున్నవారిని, హెచ్ఎండీఏను నిందితులుగా చేర్చలేదు అంటూ వాదనలు వినిపించారు.

### ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి వాదనలు వినిపిస్తూ..

ఈ కేసులో దర్యాప్తు జరగాలి. 24 గంటల్లో కేసు కొట్టేయాలని పిటిషన్ వేశారు. ఈ కేసు దర్యాప్తునకు గవర్నర్ కూడా అనుమతి ఇచ్చారు అని అన్నారు.

# మానవత్వం చాటుకున్న వందేమాతరం టీమ్

## వందేమాతరం టీమ్



తనకల్లు (కదిలించే వార్త) జనవరి 15: శ్రీ సత్య సాయి జిల్లా తనకల్ మండలం మారప్పగారిపల్లి కి చెందిన చాకలి వెంకటరమణ అనే వ్యక్తి రెండు నెలల క్రితం ఆత్మహత్య చేసుకోవడం తో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వారికి వందేమాతరం టీమ్ తరుపున వారి కుటుంబ ఖర్చులకు గానూ 25000 రూపాయలను ఆ బాధిత కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో వందేమాతరం టీమ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు...



గార్లదిన్నె (కదిలించే వార్త) జనవరి 15: గార్లదిన్నె మండల పోలీసులు రహదారి ప్రమాదాల నివారణ పై దృష్టి సారించి ప్రతిరోజు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పరిశీలనలు చేస్తూనే ఉన్నారు. అందులో భాగంగా సంక్రాంతి పర్వదినం రోజు తమ విధి నిర్వహణలో భాగంగా గార్లదిన్నె



మండలం కల్లూరు గ్రామంలోని తరిమెల రోడ్డు క్రాస్ వద్ద 44వ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పరిశీలనలు జరిపి అక్కడ ప్రమాద సూచికలను అమర్చి రేడియం సూచిక బోర్డులను స్వయానా పోలీసులు శుభ్రపరచి సరైన దిశలో అమర్చి వాహనదారులకు మరియు రహదారి పక్కన చిన్న చిన్న కోట్లు ఏర్పాటు చేసుకున్న వారికి సరైన దిశా నిర్దేశం చేసి తగిన సూచనలు అందించడం జరిగింది.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చైర్మన్ గా గుండెబోయిన బిక్షపతి నియామకం



ఆత్మకూర్ (కదిలించే వార్త) జనవరి 15: మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన బిక్షపతి ఎన్నికయ్యారు. ఈ మేరకు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం హనుమకొండ జిల్లా అధికారి నాగరాణి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పారిశ్రామిక సహకార సంఘం పాలక వర్గాన్ని ప్రకటించగా ఉపాధ్యక్షుడిగా బయ్య శ్రీనివాస్, కార్యదర్శిగా కుక్కల రఘుపతి డైరెక్టర్లుగా గుండెబోయిన శ్యామ్. గుండెబోయిన కుమార్, భయ్యా కుమారస్వామి ( నెంబర్ రాజు) భయ్యా నరేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ బిక్షపతి మాట్లాడుతూ ఆత్మకూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ముదిరాజులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు కృషి చేస్తామన్నారు. తన ఎన్నికకు సహకరించిన ముదిరాజ్ సంఘం నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి - కర్రోళ్ల విజయ్ కుమార్





ఆత్మకూరు (కదిలించే వార్త) జనవరి 15: మండలంలోని నీరుకుల్లా గ్రామంలో వరంగల్ జిల్లా ఎంఈ ఎఫ్ ఉపాధ్యక్షుడు అర్షం రాజేందర్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల్లా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు అర్షం స్వామి, సిద్దిపేట జిల్లా ఎంఈఎఫ్ ఉపాధ్యక్షుడు కర్రోళ్ల విజయకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం సాగిస్తున్న మాలలు వర్గీకరణను అడ్డుకోవడం తగదన్నారు రిజర్వేషన్. వర్గీకరణ వల్ల 59 కులాలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు ఎస్సీ వర్గీకరణకు బీసీ కులాల మద్దతు కూడా కూడగట్టుకోవడం జరుగుతుందన్నారు వర్గీకరణ సుప్రీంకోర్టులో తీర్పు వెలవడినప్పటికీ మాలలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. జనాభా దామాషా ప్రకారం షెడ్యూల్ కులాల్లో అన్ని వర్గాలకు జనాభా దామాషా ప్రకారం లబ్ది చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 7వ తేదీన జరిగే వేయి గొంతుకలు లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు నద్దునూరి రఘు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్, ఎం ఈ ఎఫ్ భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షుడు అర్షం స్వామి, వరంగల్ జిల్లా ఎం ఈ ఎఫ్ ఉపాధ్యక్షుడు అరిశం రాజేంద్రప్రసాద్, ఎస్సీ జూనియర్ లెక్చరర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్షం జనార్ధన్, విజయలక్ష్మి అర్షం సదానందం, రాజకుమార్ మాజీ సర్పంచ్ బలరాం, మాజీ ఎంపీటీసీ వరుణ్ గాంధీ, చిరంజీవి, రాజుకర్, చరణ్, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్దిదారుని కి ప్రభుత్వ పథకాలు అందాలి

## ఏం.పి.డి.ఓ పెద్ది ఆంజనేయులు



పరకాల (కదిలించే వార్త) జనవరి 15: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 జనవరి 2025 నుండి ప్రారంభం చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత కార్డుల జారీ మరియు ఇందిరమ్మ ఇండ్ల గురించి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల పై అవగాహన కల్పించడం కొరకు మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. నూతన ఆహార భద్రత కార్డుల జారీ రైతు భరోసా గురించి తహసీల్దారు ఏ.వెంకట భాస్కర్ మండల వ్యవసాయ శాఖ అధికారి యస్ శ్రీనివాస్ లు వివరించారు రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఏ.పి.ఓ ఇందిర లు వివరించారు. అదేవిధంగా పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వార్డ్ లలో చేపట్టే వెరిఫికేషన్ గురించి మున్సిపల్ కమిషనర్ వివరించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఏ.ఈ.ఓ లు ఆర్.ఐలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, క్లస్టర్ ఆఫీసర్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరైనారు.



# అన్నారం యాఖుబ్ షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు గిలాఫ్ పంపించిన చల్లా ధర్మారెడ్డి



హన్మకొండ జిల్లా.(కదిలించే వార్త) జనవరి 15: ఈ నెల 16 ,17 తేదీలలో జరుగు అన్నారం షరీఫ్ ఉర్సు ఉత్సవాలకు ఈరోజు పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి వారి స్వగృహం నుండి యాఖుబ్ షరీఫ్ దర్గా కు సమర్పించుటకు గిలాఫ్ చాదర్ జిల్లా మైనారిటీ నాయకుల ద్వారా పంపించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారం షరీఫ్ దర్గా మత సామరస్యానికి ప్రతీక అని ఆ దేవుడి ఆశీస్సులతో అందరు సోదర బావంతో ఉండాలని ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నయీమోద్దీన్, దామెర మాజీ వైస్ ఎంపిపి జాకిర్ అలి,జిల్లా మైనారిటీ నాయకులు జలాలొద్దిన్, ఇస్మాయిల్, సంగెం మాజీ కో అప్షన్ మన్సూర్ అలి, స్కకీల్,సలీమ్, ఆరీఫ్, అజ్మత్, ఆబిద్,ఇక్బాల్, మహమ్మద్ ఖైరత్ ,అఫ్రోజ్ ,అమీనా బీ ,కరీమా బీ,ఆత్మకూరు దామెర అధ్యక్షుడు సంజీవరెడ్డి, గండు రాము, పెద్దాపురం సొసైటీ చైర్మన్ బొల్లు రాజు, కొగిలివాయి ఎంపిటిసి కిరణ్,మాజీ సర్పంచ్ రఘుపతి రెడ్డి పాల్గొన్నారు



# బెస్తవారిపల్లెలో మానవీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం.

దివ్యాంగులకు కుర్లివెంకటేశు కుటుంబ సభ్యులు దుస్తులు పంపిణీ.

విశ్రాంత తహసిల్దార్ దివంగత కుర్లివెంకటేశు చిరస్మరణీయులు.

ఎయిడెడ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ కుర్లిచలపతి





పులివెందుల (కదిలించే వార్త) జనవరి 15: రెవెన్యూ శాఖలో తహసిల్దార్ గా వివిధ ప్రాంతాలలో పనిచేసి, విధినిర్వహణలో నీతినిజాయితీతో పనిచేసి, పేదప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేఅధికారిగా, విద్యాప్రదాతగా, స్నేహితునిగా, తాత్వికుడిగా, మార్గదర్శకునిగా, కుర్లి కుటుంబసభ్యులకు స్ఫూర్తిప్రదాతగా నిలిచిన వెంకటేశు చిరస్మరణీయుడని, ఆయనజ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యులు మూడుదశాబ్దాల క్రితమే మానవీయ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి, ప్రతిఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా వేములమండలంలో ఉచితవైద్యశిబిరం నిర్వహిస్తూ, రోగులకు, దివ్యాంగులకు చేయూత నందించడం అభినందనీయమని కుర్లిఓబయ్య కృష్ణకమిటీ ఎయిడెడ్ విద్యాసంస్థల అధినేత కుర్లిచలపతి పేర్కొన్నారు. విశ్రాంత రెవెన్యూ అధికారి కుర్లి వెంకటేశు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అనంతపురం నర్సింగ్ కళాశాల అధిపతి కుర్లి సతీష్ కుమార్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్, గుంటూరు మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్, వారి సతీమణి ప్రముఖ కంటివైద్యనిపుణురాలు విజయలక్ష్మి తదితరుల మానవీయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేముల మండలం బెస్తవారిపల్లెలోని వారి స్వగృహంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో దివంగత వెంకటేశు సమాధికి పూలమాలవేసి కుటుంబసభ్యులు నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ శంకర్, విజయలక్ష్మి దంపతులు 30 మంది దివ్యాంగులకు నూతన దుస్తులు బహుకరించారు. ఈసందర్భంగా దివంగత వెంకటేష్ సతీమణి కుర్లి కృష్ణవేణమ్మ , చలపతి తదితరులను కుటుంబ సభ్యులు, దివ్యాంగులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం ఏర్పాటు చేసిన ఉచితవైద్యశిబిరంలో వేముల మండల పరిధిలోని రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డిరఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్ , వేముల వికలాంగుల సంఘ నాయకులు చాగలేరు భాస్కర్, వేముల ఎయిడెడ్ పాఠశాల కరస్పాండెంట్ చలపతి, రిటైర్డ్ హెచ్ఎం హెడ్మాస్టర్ సావిత్రమ్మ, డా" ఇరికిరెడ్డి అభిలాష్ రెడ్డి, వెంకటేశు కుమారులు సతీష్ కుమార్, డాక్టర్ శంకర్, విజయలక్ష్మి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైకాపా పార్టీ ప్రతి ఒక్కరికి తోడుగా నిలుస్తుంది

ఏ సమస్య తలెత్తిన అండగా ఉంటాను

ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 15: వైకాపా పార్టీ నేతలకు కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి ఏ సమస్య తలెత్తిన తోడుగా అండగా నిలుస్తుందని ఎవరు అధైర్యపడవద్దని, ప్రజా దర్బార్ కార్యక్రమాలలో జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. అనంతరం ముందుగా ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం తన నివాసం దగ్గరకు వచ్చిన కార్యకర్తలతో మాట్లాడి అనంతరం చక్రాయిపేట మండల కన్వీనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం పాలన చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా వైకాపా నాయకులకు శ్రేణులకు అడుగడుగునా ఇబ్బందులు పెడుతూనే ఉందని, వీటన్నిటికీ తొందరలోనే చరమగీతం పడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఎవరు అధైర్య పడకుండా ఉండాలని ప్రతి ఒక్క కార్యకర్తలో నమ్మకాన్ని భరోసా కల్పిస్తూ ప్రజా దర్బార్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైయస్సార్ ఉల్లి మెల్ల లేక్ ఫ్రంట్ లో సంక్రాంతి వేడుకలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 15: పులివెందులలోని డాక్టర్ వైయస్సార్ ఉల్లి మెల్ల లేక్ ఫ్రంట్, సంక్రాంతి వేడుకలు అంబారన్ని తాకాయి. సంక్రాంతి సంబరాలలో భాగంగా సంక్రాంతి పండుగ రోజు ఉల్లి మెల్ల లేక్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గిఫ్ట్ షాప్ (సుధీర్ రెడ్డి) వారి సహకారంతో ముద్ర డాన్స్ అకాడమీ మాస్టర్ విజయశాంతి వారి ఆధ్వర్యంలో యువతి యువకులు సాంప్రదాయ నృత్యాలతో హోరో ఎంతించారు. ముఖ్యంగా చిన్నారులు గోదారి గట్టు మీద, సంక్రాంతి వచ్చింది తుమ్మెద మొదలగు పాటలకు వేసిన నృత్యం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి బి సుధాకర్, సీనియర్ అసిస్టెంట్ బి. వర ప్రసాద్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శిల్పారామంలో సంక్రాంతి శోభ



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 15: శిల్పారామం, పులివెందులలో సంక్రాంతి వేడుకలు అంబారన్ని తాకాయి. వాటిలో భాగంగా మంగళవారం బుధవారం సంక్రాంతి సంబరాలలో భాగంగా సంక్రాంతి పండుగ రోజు శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గాలిపటాలు పిల్లలకు అందించి వారి ద్వారా ఎగరవేయడం జరిగింది. హరిదాసుల ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. దశమందం వరుణ్ వారి సహకారంతో డ్యాన్స్ మాస్టర్ మరియు మూవీ డైరెక్టర్ సర్వన్, ఎస్.కె .ఫిలిం స్టూడియో, పులివెందుల, డ్యాన్స్ మాస్టర్ బద్వేల్ బాబు, డ్యాన్స్ మాస్టర్ ధర్మవరం అస్లాం, లోకేష్ ఆధ్వర్యంలో యువతి యువకులు సాంప్రదాయ నృత్యాలతో హోరో ఎంతించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్డిఓ జి.చిన్నయ్య పులివెందుల, పులివెందుల మహేష్ మరియు విద్యదీపం సినిమా హీరో శ్రీను శ్రీపతి పాల్గొన్నారు.



ముఖ్యంగా చిన్నారులు పుష్ప పాటకు వేసిన నృత్యం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమ మధ్యలో ముగ్గుల పోటీలు విజేతలకు ఆర్డిఓ చేతుల మీద మరియు ముగ్గుల పోటీలకు సహకారం అందించిన మనోహర్ ద్వారా బహుమతులు అందజేశారు. అలాగే ఏవో సుధాకర్ చేతులు మీద విద్యాదీపం మూవీ నుంచి

**జైబోలో జైబోలో ఇండియాకి**

జైబోలో అనే దేశభక్తి గీతాన్ని విడుదల చేశారు. అనంతరం డ్యాన్స్ మాస్టర్లలకు మరియు చిన్నారులకు శ్రీను శ్రీపతి, పులివెందుల మహేష్ మరియు ఏవో సుధాకర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొప్పల. నాగమల్లారెడ్డి నేత్రదానం



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 15: పులివెందుల పట్టణం మారుతీ థియేటర్ ఎదురు గా ఉన్నటువంటి కొప్పల నాగ మల్లారెడ్డి 50 సంవత్సరాలు తల్లి నారాయణమ్మ, కుమారులు సాయి మహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, కుమార్తె లక్ష్మీదేవి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకి సమాచారం ఇవ్వడంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కుటుంబ సభ్యులు లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం కోసం అంగీకరించి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చి మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధ రహిత సమాజం కోసం ప్రతి కుటుంబం నేత్రదాన బృహత్కార్యాన్ని కుటుంబ సంప్రదాయంగా అలవరచుకోవాలని, ఒక వ్యక్తి కార్నియా లు ఇద్దరు అంధుల కు చూపు ఇస్తాయని కావున ప్రతి ఒక్కరు నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



# రక్తదానం చేసి ఒకరి ప్రాణాలు కాపాడండి

టీడీపీ ఎస్సి సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ హెచ్.శివాంజనేయులు



తొండూరు (కదిలించే వార్త) జనవరి 15: తొండూరు మండలం పాలూరు గ్రామానికి చెందిన ఎస్సీ మహిళ మునీశ్వరి కి డెలివరీ సమయంలో రక్తం తక్కువ వచ్చి ప్రాణాపాయ స్థితిలో ఉండగా మునీశ్వరి బంధువులు శివాంజనేయులును సంప్రదించగా ఆయన వెంటనే తన స్నేహితుడైన టిడిపి టి ఎన్ టి యు సి జిల్లా నాయకులు రాగి పేట అమీర్ భాషను సంప్రదించగా ఆయన ఏమీ ఆలోచించకుండా నావల్ల ఒక ప్రాణం నిలబడుతుంది అంటే అది నాకు నా కుటుంబానికి ఎంతో సంతోషకరమైన విషయం అని వెంటనే కడప రిమ్స్ వెళ్ళి అక్కడ ఆమెకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా అమీర్ భాష కి కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎర్రబల్లి హరిజనవాడ లో సంక్రాంతి సంబరాలు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 15: పులివెందుల మండలం ఎర్రబల్లి హరిజనవాడలో సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగినది ఎర్రబల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలోముగ్గుల పోటీలలో పాల్గొనడం జరిగింది. గ్రామాలు పట్టుకొమ్మలు సంప్రదాయాలు నాగరికతలు తెలుసుకోవాలని ముగ్గుల పోటీలు పెట్టడం జరిగినది ఈ ముగ్గులు పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా వెయ్యి రూపాయలు శారీ. రెండో బహుమతి మూడో బహుమతి శారీలు వితర్నం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి రాష్ట్ర సాంస్కృతి విభాగ కన్వీనర్ బిజెపి భాను ప్రకాష్ చేతుల మీదుగా మొదటి బహుమతి వితరణ చేయడమైనది గ్రామాల్లో ప్రతి ఒక్కరు మగ పిల్లలు గాని ఆడపిల్లలు గాని అందరు పాల్గొని అందుకు అందరికీ ధన్యవాదములు తెలుపుతున్నాను అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరుచున్నాను ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా. కడప జిల్లా అధ్యక్షులు. కోడుమూర్తి శ్రీరాములు మిల్ట్రీ పోలీస్ ఆఫీసర్. ఎస్పై . ఉత్తమ రాజు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై నవీన్ . హర స్వామి. రామచంద్ర పెద్ద సంఖ్యలో ఎర్రబల్లి హరిజనవాడ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# అంగరంగ వైభవంగా అంజన్న బ్రహ్మోత్సవం



చక్రాయపేట (కదిలించే వార్త) జనవరి 15: చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానము గండి క్షేత్రము వైయస్సార్ కడప జిల్లా 14 వ తేదీ సంక్రాంతి పండుగ సందర్భంగా సాయంకాలం 7.00 గంటలకు శ్రీ స్వామివారి గ్రామోత్సవం ఒంటె వాహనంపై ప్రత్యేక పుష్ప అలంకరణతో మేళ తాళాలతో గండి క్షేత్రం నుండి ప్రారంభించి వీరన్న గట్టుపల్లె గ్రామం నందు వాడవాడల శ్రీ స్వామివారి ఊరేగింపు అంగరంగ వైభవముగా ఆనవాయితీ ప్రకారం శ్రీ రాములవారి దేవస్థానము నందు ఆస్థానము జరిపి గ్రామ పెద్దలకు మర్యాదలు చేసి గ్రామ వాసులకు తీర్థప్రసాదములు అందజేసే తిరిగి క్షేత్రమును చేరుకోవడం జరిగినది. ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా రమేష్, మరియు చైర్మన్ కృష్ణ తేజ మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి మాజీ చైర్మన్ భాస్కరుడు ఆలయ సిబ్బంది, గ్రామోత్సవం నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆర్కే ర్యాలీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వారి ఆదేశాలతో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించడం జరిగినది జె. వెంకటసుబ్బయ్య సహాయ కమిషనర్/కార్యనిర్వహణాధికారి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పార్వేటి పాలపొంగు కార్యక్రమాలు

ప్రత్యేక పూజ కార్యక్రమాలలో దుద్దే పుల్లయ్య కుటుంబ సభ్యులు



పులివెందుల (కదిలించే వార్త) జనవరి 15: పులివెందుల పట్టణ పరిధిలోని వాసవి కాలనీ నందు శ్రీ లక్ష్మీనరసింహస్వామి పార్వేటి మరియు పాలపొంగు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమను పురస్కరించుకొని వాసవి కాలనీలో వెలసినటువంటి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ఉదయం అభిషేకాలతో కూడిన విశేష పూజలు నిర్వహించగా అనంతరం వాసవి పురవీధులలో స్వామి గ్రామోత్సవం నిర్వహించగా పాల పొంగులు ఏర్పాటు చేసి గోవింద నామస్మరణతో స్వామికి నివేదించారు. ఈ సందర్భంగా స్వామి దర్శనార్థం అధిక సంఖ్యలో వచ్చిన భక్తుల కోసం ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# 15 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సి.సి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల .(కదిలించే వార్త) జనవరి 15: బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో 5 లక్షలు మరియు బొమ్మలాటపల్లి గ్రామాల్లో 10 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించిన సి.సి రోడ్ల ను నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంతల రోడ్డులతో ప్రజలను ఇబ్బందులు పద్దారని.2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేయూతతో రాష్ట్రంలో ఐదు నెలల కాలంలోనే వేల కోట్ల రూపాయలు వ్యయం చేసి, సి.సి రోడ్లు ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బుక్కరాయసముద్రం మండలంలో 3.40 కోట్ల రూపాయలు వెచ్చించి సీ.సీ రోడ్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం పంచాయితీ నిధులను దుర్వినియోగం చేసి,గ్రామాలు అభివృద్ధి చెందకుండా చేస్తే,కూటమి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో నియోజకవర్గ పరిధిలో సీ.సీ రోడ్లు,డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బుక్కరాయసముద్రం మండలంలో 39 గోకులం షెడ్లు మంజూరు చేయడం ద్వారా రైతన్నకు తోడుగా కూటమి ప్రభుత్వం నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గ్రామంలో సంక్రాంతి పండుగ నేపథ్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని తిలకించి, విజేతలకు బహుమతులు అందజేశారు.

# కనుమ రోజు ముగ్గుల పోటీలు



(కదిలించే వార్త) జనవరి 15: వేంపల్లె స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీ గౌరీదేవి ఆలయం వద్ద ముగ్గుల పోటీలు అలరించాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుల్లాయప్ప ,కటిక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల హరివిల్లును వేశారు. ముగ్గుల పోటీల్లో తులసి రెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ మాధురి, బాలం చైతన్య లక్ష్మి, పచ్చిపులుసు ప్రవీణ, పుల్లగూర సుప్రజ, నక్కా సర్వస్వతమ్మ, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. దీంతో మొదటి బహుమతి కే. సంయుక్త, ద్వితీయ బహుమతి కే. అనూష ,తృతీయ బహుమతి నక్కా స్వాతి, నాలుగో బహుమతి ముక్కా వాణి, ఐదవ బహుమతి యారవ నాగలక్ష్మి దక్కించుకున్నారు .పోటీల్లో పాల్గొన్న అందరికీ కన్ స్లేషనల్ బహుమతులు ను అందజేశారు. దీంతో ఆ ప్రాంతమంతా సంక్రాంతి నెలకొంది .సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు , రాచినేని వేణుగోపాల్ లు ముగ్గుల



పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంగం గౌరవ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య రంగయ్య పాలకమండలి సభ్యులు, పద్మ రాజ్ కుమార్ ,సిద్ధారెడ్డి,కోలా మారుతీ, రాజారామ్, బాలం సుబ్రహ్మణ్యం తిరుమల శెట్టి రవి, ముత్యాల రమేష్ బాబు, బాలం హరి,యడాల కృష్ణ, ఆరుసెర్ల సుబ్బరాయుడు, నల్లగు నిత్యానంద నామ చెంద్రాయుడు, నామా చంద్ర మోహ న్ ,ఎద్దుల ప్రసాద్, యడాల సుబ్బారావు, వే మయ్య,మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ పాల్గొన్నారు.

# గోడ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున నాయక్



కదిరి పట్టణం (కదిలించే వార్త) జనవరి 15: 19న విజయవాడలో గిరిజన ఆదివాసి సమ్మేళన మహా సభ గిరిజనులంతా సంఘటితం కావాలి....గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకదిరిపట్టణంలో ఈరోజు రోడ్లు భవనాలు అతిథి గృహంలో గిరిజన ప్రజా సమాఖ్య రాయలసీమజిల్లాల అధ్యక్షుడు ఎం. ప్రసాద్ నాయక్ అధ్యక్షతన గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 19వ తేదీన గిరిజన ఆదివాసి సమ్మేళన సభ విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు జి. మల్లికార్జున నాయక్ తెలిపారు. అనంతరం గిరిజనులతో కలిసి సభ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షుడు జి.మల్లికార్జున నాయక్ మాట్లాడుతూ అట్టడుగున నివసిస్తున్న గిరిజనులంతా ఏకమై ఐక్యమత్యంతో ఉండి సంకటితం కావాలన్నారు. మన హక్కులను కాపాడుకునేందుకు మనమే ఉద్యమించాలన్నారు. గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ఆయన గిరిజనులకు పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్, ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ .డివిజి శంకర్రావు, సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ మరియు ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంసృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందం చే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కదిరి జడ్పిటిసి రాధాకృష్ణ నాయక్, కదిరి మండలం వైస్ ఎంపీపీ బి. ఆనంద్ నాయక్, కదిరి డివిజన్ జిపిఎస్ నాయకులు బి.అంజి నాయక్, కే సురేంద్రనాయక్, తనకల్ మండలం, చిన్న సేవే నాయక్, బి. కృష్ణ నాయక్, బి. బాలాజీ నాయక్,బి. రూపేష్ నాయక్, దేవేంద్ర నాయక్, శివ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సిపిఐ జిల్లా కార్యదర్శి యమ్ .వేమయ్య యాదవ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు




తనకల్లు (కదిలించే వార్త) జనవరి 15: విప్లవానికి నాంది కుటాగుళ్ల,ఆ వారసత్వాన్ని పుచ్చుకుని ప్రజా సమస్యలపై విద్యార్థి దశలోనే మొదలుకొని నిత్యం అలుపెరగని ఎరుపు సూర్యునిలా రాష్ట్రవ్యాప్తంగా సమస్యలను పరిష్కరించి ప్రత్యామ్యాన్ని చూపే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తున్న మా అన్నయ్య కామ్రేడ్ వేమయ్యా యాదవ్ కి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు.. (ప్రజలకు కమ్యూనిజం బోధించడమే నా నేరమైతే ఆ నేరం నేను మళ్లీ మళ్లీ చేస్తాను అనే భావాల బాటసారి వేమయ్య యాదవ్ కి మరొక్కసారి పుట్టినరోజు శు భాకాంక్షలుతెలిపారు వి . అజయ్ కుమార్ ఆచారి

# బీజేపి ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ సన్మానించిన జనసేన నాయకులు



కదిరి పట్టణం (కదిలించే వార్త) జనవరి 15: స్వర్గీయ మాజీ భారత ప్రధాని శ్రీ ఆటల్ బిహారీ వాజపేయిశత జయంతి ఉత్సవాల్లో భాగంగా కదిరి పట్టణంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన విజేతలకు బహుమతులు ప్రధానం చెయ్యడానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు డాక్టర్ .కె.లక్ష్మణ్ వీరికి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి గుడి వద్ద సాదరస్వాగతం పలికి సన్మానించిన జనసేన పార్టీ ఇన్చార్జి భైరవ ప్రసాద్ ,నాయకులు బ్లూమూన్ శివశంకర్, టౌన్ అధ్యక్షులు చలపతి, చిన్నపరెడ్డి,రవికుమార్ , లక్ష్మణ్, కిన్నెర మహేష్, అంజిబాబు, చక్కా రమణ, రాజేంద్ర ప్రసాద్, ప్రతాప్,గంగరాజు, రాజా రమణ , దినేష్ తదితరులు బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



పరకాల (కదిలించే వార్త) జనవరి 15: బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బీఎస్పీ అధినేత్రి మాయావతి 69 వ జన్మదిన సందర్భంగా ఈ వేడుకలను పరకాలలో పోచమ్మ గుడి దగ్గర నుండి బస్టాండ్ కూడలి మీదుగా అంబేద్కర్ సెంటర్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి ఆస్పత్రిలోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం నియోజకవర్గ అధ్యక్షుడు కాకి శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించ గా ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి శనిగరపు రాజు హాజరై మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికీ మాయావతి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాయావతి పుట్టినరోజును జన కల్యాణ్ దివస్ గా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది. మాయావతి భారతదేశానికి గుండెకాయ అయినటువంటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లుగా ముఖ్యమంత్రిగా చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగినది. భూములు లేని నిరుపేదలకు 15 లక్షల ఎకరాల భూములను పంపిణీ చేశారు. బీసీలు ఐఏఎస్ ఆఫీసర్లు కావడం కోసం కోట్లు ఖర్చుపెట్టి భాగేదారీ భవన్ కట్టించడం జరిగినది అదేవిధంగా అసలే పంచాయితీ మెట్లు ఎక్కని జాతుల వారిని ఎమ్మెల్యేలుగా మినిస్టర్లుగా చేసి భారత దేశ ప్రజలందరికీ రాజ్యాధికార రుచి చూపించడం జరిగినది. పూలే అంబేద్కర్ కాన్షీరాం కలలు కన్నా సమతా సమాజం నిర్మాణం కోసం అహర్నిశలు పనిచేశారు. ఈరోజు బహుజన్ సమాజ్ పార్టీ లేకపోతే ఏనాడో రాజ్యాంగాన్ని రాజ్యాంగం లో పొందుపరిచిన హక్కులను మనువాదులు మార్చేవారు ఇప్పుడు రాజ్యాంగం మార్చడం కోసం బిజెపి తీవ్ర ప్రయత్నం చేస్తున్నది కాబట్టి బహుజన జాతులు మాయావతి నాయకత్వాన్ని బలపరిచి బహుజన్ సమాజ్ పార్టీని గెలిపించి భారత రాజ్యాంగాన్ని బహుజన జాతుల



హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల వినయ్ అంబేద్కర్, నియోజకవర్గ ఇన్చార్జి కర్రె రమేష్ ముత్యాల నరేందర్ పట్టణ అధ్యక్షురాలు మడికొండ రవళి మండల నాయకులు దుర్గ ప్రసాద్ పసుల బిక్షపతి మేకల విష్ణు నాగుల పవన్ కళ్యాణ్ మనోజ్ మారేపల్లి హరీష్ ఈర్ల ప్రశాంత్ ఈర్ల సునీల్ శనిగరపు విశ్వతేజ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు జవాబు దారీగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



ఆత్మకూర్ (కదిలించే వార్త) జనవరి 15: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేసేందుకుగాను నిర్వహించే గ్రామ సభలు జవాబు దారీతనంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల్ స్థాయి ఆఫీసర్స్ ( పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్ తో నిర్వహించిన అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం, గ్రామస్థాయి బృందాలు మరియు క్లస్టర్ స్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించే గ్రామసభలు ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్దేశించిన భూములను, మైనింగ్ భూములను వివరాలు ఖచ్చితంగా సేకరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వివరాలు సూచించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సేకరించిన వివరాలను గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై వివరాలు ఉంచి అభ్యంతరాలను స్వీకరించాలని, సేకరించిన వివరాలను మండల స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు. లేఅవుట్ మినహా, పడావున్న భూములను కూడా రైతు భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆదాయ వివరాలను సేకరించి అర్హులైన రేషన్ కార్డుల జాబితాలు లబ్ధిదారులు మధ్య దళారులను ఆశ్రయించకుండా సరియైన రీతిలో అర్హులైన వారి జాబితాలు గ్రామ సభలో ప్రజలకు నివేదించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలకు ముందే ఒకరోజు ప్రజలను వచ్చి అభ్యంతరాలను సేకరించి, ఉన్నతాధికారుల సలహా మేరకు తుది జాబితాను తయారుచేసి గ్రామ సభలలో జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామసభలలో స్థానిక లబ్ధిదారులతోపాటు గ్రామస్థాయి ఇందిరమ్మ కమిటీలను కూడా ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ సర్వేలు ఉన్న యెడల రేపటి లోగా పూర్తి చేయాలని సేకరించిన డేటాను పూర్తిస్థాయిలో భద్రంగా ఉంచి కంప్యూటర్ రీజన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయి కమిటీలు, సబ్ కమిటీలు వారికి నిర్దేశించిన విధంగా పూర్తిస్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, ఎం పి ఓ విమల , గ్రామపంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ అధికారులు ఏఈఓ లు, ఏఈవోలు, ఆర్ ఐ లు,తదితరులు పాల్గొన్నారు

# జల్లిపల్లిలో ఘనంగా చౌడేశ్వరి దేవి జ్యోతుల మహోత్సవం



కూడేరు (కదిలించే వార్త) జనవరి 15: కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లిలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని మంగళవారం చౌడేశ్వరి దేవి జ్యోతుల మహోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు .తొలుత చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి విశేషంగా అలంకరణ చేశారు. తర్వాత ఉరవకొండకు చెందిన వారు గ్రామ పురవీధుల గుండా జ్యోతుల ప్రదర్శన చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడు తల్లి అంటూ గ్రామస్తులు అమ్మవారిని వేడుకున్నారు.

# ఉత్సాహంగా రాతిదూలం లాగుడు పోటీలు



కూడేరు (కదిలించే వార్త) జనవరి 15: కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు .ఈ పోటీలు ఉత్సాహంగా సాగాయి . మొదటి బహుమతి రూ.30 వేలును తోపుదుర్తికి చెందిన. . చెన్నప్ప , రెండవ బహుమతి రూ. 20వేలును. కర్ణాటకకు చెందిన ఆంధ్రోల్ ఆనంద్ రెడ్డి, మూడవ బహుమతి 10 వేలును అనంతపురం ప్రియాంక నగర్ కు చెందిన ఓబులపతి ఆచారి సొంతం చేసుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సాఫ్ట్ వేర్ ఇంజనీర్ తో కానిస్టేబుల్ గొడవ పై తీవ్రంగా స్పందించిన జిల్లా ఎస్పీ.

ప్రాథమిక విచారణ అనంతరం ఒన్ టౌన్ కానిస్టేబుల్ ను కు పంపిస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ.

అనంతపురం డీఎస్పీ చే సమగ్ర విచారణకు ఆదేశాలు... నివేదిక అనంతరం క్రమశిక్షణా చర్యలు.

అనంతపురం (కదిలించే వార్త) జనవరి 15: అనంతపురంనకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ తో ఒన్ టౌన్ కానిస్టేబుల్ నారాయణస్వామి గొడవపడినట్లు ఫిర్యాదు అందడంపై జిల్లా ఎస్పీ జగదీష్ స్పందించారు. దీనిపై ప్రాథమికంగా విచారించిన అనంతరం సదరు కానిస్టేబుల్ ను వీ.ఆర్ కు పంపుతూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. 3 రోజుల కిందట అనంతపురంలో ఈ ఘటన జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై జిల్లా ఎస్పీ స్పందించి ప్రాథమిక విచారణకు ఆదేశించారు. ఈనేపథ్యంలో సదరు కానిస్టేబుల్ ను వీ.ఆర్ కు తీసుకొస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. సమగ్ర విచారణ చేపట్టాలని అనంతపురం డీఎస్పీని ఎస్పీ ఆదేశించారు. సమగ్ర విచారణానంతరం తదనుగుణంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు.

# గ్రామ జాతరకు హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



కళ్యాణదుర్గం (కదిలించే వార్త) జనవరి 15: అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, సెట్టూరు మండలం,చింతర్లపల్లి గ్రామంలో కొల్లాపూరమ్మ గ్రామ జాతరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గం ముఖ్య నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, బోయ తిప్పేస్వామి లు హాజరయ్యారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు కొల్లపురమ్మ జాతరకు నాయకులు హాజరై అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందుకుని గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి మంజునాథ్,ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పోస్ట్ రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, జిల్లా సంస్థాగత కార్యదర్శి తలారి సత్యప్ప, చింతర్లపల్లి



సర్పంచ్ బాబురావు, నారాయణపురం సర్పంచ్ వెంకటేశులు, గొల్ల కరిన్న, నియోజకవర్గం గ్రీవెన్స్ అధ్యక్షుడు చిన్నంపల్లి గిరి బాబు, గౌరయ్య, వీరాంజనేయులు, బీసీ సెల్ అధ్యక్షుడు, విజయ్ కుమార్, ట్రేడ్ యూనియన్ కాసిం, ఎం. ఎస్ రాయుడు, ఆదిశేషులు, తిమ్మగానిపల్లి మల్లి, డి.సి.పల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పరిరక్షణ సమితి యువత రాష్ట్ర కన్వీనర్ గా జీ.వి ఉజ్వల్.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 15: రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం, ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేట్, కార్పొరేట్ వ్యక్తులకు అప్పగించే ప్రక్రియ ను ప్రభుత్వాలు ఆపాలని, ఆ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, రిజర్వేషన్లు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలోను, న్యాయవ్యవస్థ లోను, కేంద్రీయ విద్యా సంస్థలలోనూ నియామకాలు చేపట్టాలనే డిమాండ్ ను, చట్ట సభలలోను, స్థానిక సంస్థ లలోనూ, విద్య, ఉద్యోగాలలో బీసీ లకు 33%శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ముస్లిం మైనార్టీ లకు, రిజర్వేషన్లు అమలు చేయాలని, రాష్ట్రం వ్యాప్తంగా యువత ను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడానికి జీవీ .ఉజ్వల్ ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి యువజన విభాగంకు రాష్ట్ర కన్వీనర్ గా నియామక పత్రాన్ని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పోతుల నాగరాజు అందచేశారు.

# ఘనంగా మాజీ సీఎం మాయావతి జన్మదిన వేడుకలు..



రాయదుర్గం (కదిలించే వార్త) జనవరి 15: రాయదుర్గం పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం బహిన్ జి కుమారి మాయావతి 69వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మరియు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ జాతీయ పార్టీలో ఏకధాటిగా నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా గెలుపొంది బహుజన సమాజ్ పార్టీని దేశంలోనే చైతన్య వంతులను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ కోసం పనిచేస్తున్నారన్నారు.

**రాజ్యాధికారం అనేది కేవలం బహుజన్ సమాజ్ పార్టీ తోనే సాధ్యమన్నారు.**

**ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల రాజ్యాధికారంతో బహుజనులు అన్ని రంగాల్లో చైతన్యవంతం అవుతారన్నారు.**

ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రధాని రేసులో ఉండడం అనేది దేశానికే చాలా గర్వకారణం అన్నారు. భారతదేశంలోనే అతి పెద్ద జాతీయ మూడవ జాతీయ పార్టీ బీఎస్పీ బహుజన సమాజ్ పార్టీ ఉండడం హర్షనీయమన్నారు. మాయావతి 69వ జన్మదిన సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ ఏదైతే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇప్పుడు ఉన్నటువంటి బీఎస్పీ పార్టీ జాతీయ అధ్యక్షులు మాయావతి నాయకత్వంలో రాబోవు రోజుల్లో కూడా రాజ్యాధికారమే అంశం అంతిమ దిశగా ప్రయత్నం చేయాలని ఆ విధంగా ఈ దేశంలో ఉన్నటువంటి బహుజన అందర్నీ ఏకాదాటిగా ఒక వేదిక మీదికి తీసుకురావాల్సిన బాధ్యత బెహెంజీ మాయావతి మీద ఉందన్నారు. కచ్చితంగా ఆ విధంగా ప్రయత్నాలు మొదలు పెట్టిందని కచ్చితంగా రాబోవు రోజుల్లో కచ్చితంగా భారతదేశంలో అధికారాన్ని చేర్చించుకోవాలి. ఈ బహుజన బహుజన వాళ్ళకి ఖచ్చితంగా రాజ్యాధికారాన్ని కట్టబెట్టాలి అనేటువంటి ఒక దృఢ సంకల్పంతో మాయావతి ఈరోజు చేసినటువంటి కృషి నిజంగా చాలా గర్వించదగ్గ విషయమని ఈ భారత దేశంలో ఉన్నటువంటి అన్ని కులస్తులు ఎవరైతే ఉన్నారో ఆ అధికారాన్ని పూర్తిగా తొక్కి పెట్టాలంటే మాయావతి ప్రధానమంత్రి కావాలని ఆమె ప్రధానమంత్రి కావాలంటే ఈ భారతదేశంలో ఉన్నటువంటి బహుజన పార్టీ అందర్నీ ఒక వేదిక వచ్చి ఆమె నాయకత్వాన్ని బలపరచాలన్నారు. ఆ విధంగా ఈ భారతదేశంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మొత్తం ఎవరైతే ఉన్నారో ఆ వర్గాలు అందరూ కలిసి మరి ఆమెకు సపోర్ట్ చేయాలంటే కచ్చితంగా మనం అందరం ఐక్యంగా ఉండాలన్నారు. ఐక్యంగా ఉండి ఖచ్చితంగా ఏదైతే అంబేద్కర్ కలలు కన్నాడన్నారు. కాబట్టి ఆ విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి కాబట్టి ప్రతి ఒక్క బహుజనుడు ఈ రాజ్యాధికారం కోసం ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన లాయర్ల ఫోరం అధ్యక్షుడు నారాయణప్ప, బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జ్ ఉలిగప్ప, బీఎస్పీ తాలూకా ప్రధాన కార్యదర్శి రామంజనేయులు, బీఎస్పీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న మంత్రి సవితమ్మ

ప్రతి ఏటా జన్మదిన వేడుకలు అనాధ ఆశ్రమంలోనే జరుపుకుంటున్న మంత్రి సవితమ్మ .

అనాధ ఆశ్రమం లోని విద్యార్థులు సంక్షేమం కోసం రెండు లక్షల నూట పదహారు రూపాయలు చెక్కును ఆశ్రమ నిర్వాహకులకు అందజేసిన మంత్రి సవిత



హిందూపురం (కదిలించే వార్త) జనవరి 15: హిందూపురం లోని శ్రీ సత్యసాయి సేవా సదన్ అనాధాశ్రమంలోని విద్యార్థులు మధ్య కేక్ కట్ చేసి తన జన్మదిన వేడుకలు జరుపుకున్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వితమ్మ అనంతరం విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటుచేసి ,యూనిఫామ్ అంద చేసిన సవితమ్మ మీకుఅన్నివిధాలుగా అండగా ఉంటానని కష్టపడి బాగా చదువు కొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు తెలియచేసిన సవితమ్మ . ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ సత్యసాయి బాబా చూపించిన ఆధ్యాత్మిక, సేవా మార్గం మనందరికీ ఆచరణీయం.ప్రతి ఏటా నా జన్మదిన సందర్భంగా ఆశ్రమంలోని అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకోవడం నాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు సత్యసాయిబాబా యొక్క ఆశీస్సులు ఉండాలని అనంతరం విద్యార్థులతో కలిసికేక్ కట్ చేశారు.

# పేట్రేగిపోతున్న హిజ్రాలు పెడ దారి పడుతున్న గ్రామీణ యువత మొద్దు నిద్రలో పోలీసులు

హెచ్ రామచంద్ర రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు



అనంతపురం, (కదిలించే వార్త) జనవరి 15: అనంతపురం గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే పేద విద్యార్థులు ఎక్కువగా బస్టాండ్ సమీప ప్రాంతాలలో హాస్టల్స్ రూములు తీసుకొని చదువుకుంటున్నారు. సమీపంలో జూనియర్ కళాశాలలు, హై స్కూల్ ఎక్కువగా ఉన్నాయి. దాదాపు పదికి పైగా విద్యాసంస్థలు ఉన్నాయి. చీకటి పడిందంటే ఈ ప్రాంతం రెడ్ లైట్ ఏరియా తలపిస్తున్నది. రాత్రి పదివరకు కియా బస్సులు వెళు తుంటాయి. ఈ వెకిలి చేష్టలకు ఎదురుగా దివాకర్ ట్రావెల్స్ బస్సులు అక్కడ అమర్చిన సీసీ కెమెరాలు నిలువెత్తు సాక్ష్యం. ఏమి ఎరుగని అభం శుభం తెలియని గ్రామీణ పేద విద్యార్థులు తమ జీవితాలు బుగ్గిపాలు చేసుకుంటున్నారు. పట్టుమని పదమూడు సంవత్సరాలు ఉండవు ఊబిలో కూరుకుపోతున్నారు. అక్కడికి వచ్చిన విటుల సెల్ ఫోన్ గుంజుకోవడం, డబ్బులు, ఉంగరాలు, మెడలో గొలుసులు అపహరించి నిత్యం వేధింపులకు గురిచేస్తున్న పట్టించుకునే నాథుడే లేడు. కౌమార దశలో ఉన్న పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన విద్యాసంస్థలు మౌనంగా ఉన్నాయి. రాజహంస అపార్ట్మెంట్, బస్టాండ్, రైల్వే స్టేషన్ మరియు గుత్తి రోడ్ కొన్ని ప్రాంతాల్లో, నిర్దిష్ట రహదారుల సమీపంలో వీధుల్లో సాయంత్రం ఏడు గంటల నుండి ఉదయం ఐదు గంటల వరకు సెక్స్ వర్కర్లు, ట్రాన్స్జెండర్లు ముఖాలకు తెల్లని రంగుద్దుకొని, ధగ ధగ మెరిసే దుస్తులతో విటులను అభ్యర్థిస్తూ వ్యభిచారం బహిరంగంగా జరుగుతుంది ప్రయివేటు హాస్పిటల్స్ పరిసరప్రాంతాలు, రెవెన్యూ కాలనీ, ఎర్రనేల కొట్టాలు ప్రాంత వాసులు ప్రాణాలు అరచేత పట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి. ఈ దరిద్రం చూసినప్పుడు ఈ ప్రభుత్వం పనిచేస్తుందా అనిపిస్తుంది. రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రెండు తెలుగు రాష్ట్రాల కో ఆర్డినేటర్ డా. ముచ్చుకోట సురేష్ బాబు,నాయకులు ఉజ్వల్, తదితరులు సత్వర చర్యలకు విజ్ఞప్తి చేశారు.

# మెట్టు గోవింద రెడ్డి ని సన్మానించిన వైసిపి నాయకులు...



కనేకల్ (కదిలించే వార్త) జనవరి 15: రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని నూతనంగా పదవులు లభించిన జిల్లా ఉపాధ్యక్షుడు మారేంపల్లి మారన్న కనేకల్ వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బ్రహ్మానంద రెడ్డి వారి నివాసంలో కలిశారు పదవులు రావటానికి కృషి చేసినందుకు ఆయనకి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు కృతజ్ఞతలు తెలిపారు వైఎస్ఆర్సిపి తుంబిగనూరు సర్పంచ్ ఫణీంద్ర గౌడ్ సొల్లాపురం సర్పంచ్ భాస్కర్ రెడ్డి, హానకనహాల్ సర్పంచ్ రామాంజనేయులు ,ఉడేగోళం ఉపాధ్యక్షులు వేమన, మారేంపల్లి శీన , మారేంపల్లి గోవిందు వైయస్ఆర్ సీపీ నాయకులు అందరూ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే వార్త తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### ఆదివాసుల సమస్య అడవికే పరిమితమా?

కష్టాలు వేరుబీ అణిచివేత వేరు. కష్టాలు అందరికీ వుంటాయి. గౌతమ్ ఆదానీకీ, నరేంద్ర మోదీకీ కూడా కష్టాలు వుంటాయి. ప్రపంచంలో అందరికన్నా ఎక్కువగా అణచివేతకు గురవుతున్నది ఎవరూ? అని ప్రశ్నించుకుంటే మాత్రం మనకు రెండు సమూహాలు గుర్తుకు వస్తాయి. మొదటిదిబీ ఆదివాసులు. రెండోదిబీ ముస్లింలు. ఆదివాసీ, ముస్లిం సమూహాలు ఈ భూమి మీద వుండడం మెగా కార్పొరేట్లకు ఇష్టం లేదు. ఎందుకంటే, ఆదివాసుల కాళ్ళ కింద వుండే ఖనిజాలు, ముస్లిం దేశాల్లో వున్న చమురు నిల్వలు మొత్తంగా వాళ్ళకు కావాలి. రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను మనం తరచూ విడదీసి చూస్తుంటాం. అవి ఒకే శరీరానికి వున్న రెండు తలలు అనుకోం. పైగా, మోదీ ప్రధాని కావడం వల్ల కొన్ని మెగా కార్పొరేట్ల సంపద పెరుగుతోంది అనే అపోహలో ఉంటాము. కానీ తమ సంపదను పెంచుకోవడానికి మెగా కార్పొరేట్లు తగిన ప్రధానమంత్రిని కూడా ఎన్నుకోగలవేమో అన్న ఆలోచన మనకు రాదు. ఆదివాసులు, ముస్లింలను అంతరించిపోతున్న జాతులు అనాల్సినంతగా పరిస్థితులు మారిపోతున్నాయి. చంపాల్సిన కుక్కను పిచ్చిది అని ప్రచారం చేయాలన్నది ఓ కుటిలనీతి. ఇప్పుడు ఆదివాసులు, ముస్లింల మీద అలాంటి కుటిల ప్రచారమే జరుగుతున్నది. "ఆదివాసులు అనాగరీకులుబీ ముస్లింలు మూరు?లు"...- ఇదీ ఆ ప్రచారం సారాంశం. ఈ ప్రచారాన్ని ఎక్కువమంది నమ్మరు. కానీ ఓటర్లలో ఓ మూడోవంతు నమ్మి ఓటేసినా దేశాధినేతలు మళ్ళీమళ్ళీ గెలువగలరు. ఆ మధ్య కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని ఒక ప్రయత్నం మొదలెట్టింది. ముస్లిం సమూహాన్ని ఇబ్బంది పెట్టడానికి తాము ఒక చట్టాన్ని తెస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ పెద్దలు గట్టి సంకేతాలు ఇచ్చారు. తమ ప్రత్యేక ఉనికిని కోల్పోతున్నట్టు ముస్లిం సమాజం కూడ ఆందోళన చెందింది. మైదాన సమాజం 'అనాగరికులు' అంటూ తరచూ కించపరిచే ఆదివాసులకు ఈ చట్టం వెనుకనున్న అసలు కుట్ర అర్థం అయింది. మన దేశంలో ప్రస్తుతం ఏడు వందల రకాల ఆదివాసీ సమూహాలు ఉన్నాయి. ప్రతి ఒక్క సమూహమూ ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలని పాటిస్తాయి. వైవిధ్యపూరితమైన తమ సంస్కృతిని అంతం చేయడానికే ఉమ్మడి పౌర స్మృతిని తెస్తున్నట్టు వాళ్ళకు బోధపడింది. ఆదివాసి సంఘాలు ఝూర?ండ్‌లో పెద్ద సభ జరిపి ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని తీర్మానం చేశాయి. నక్సల్‌బరీ - శ్రీకాకుళం రైతాంగ సాయుధ ఉద్యమాల రూపంలో భారత గడ్డ మీద కమ్యూనిజానికి తిరిగి ప్రాణం పోసింది ఆదివాసులే. ఆ ఉద్యమాలను చూసి ఉలిక్కిపడిన ప్రభుత్వాలు మైదాన ప్రాంతాల్లో భూపరిమితి చట్టాల్ని, అటవీ ప్రాంతాల్లో ఆదివాసీ భూముల పరిరక్షణ చట్టాల్ని తెచ్చాయి. ఇప్పుడు ఆ చట్టాలను వరుసగా రద్దుచేసే పనిలో పడ్డాయి. మణిపూర్‌లోని కొండలు అటవీ భూముల మీద ఆదివాసులైన కుకీ-జోలకు సాంప్రదాయిక హక్కు ఉంది. లోయలో ఉండే నాగరీకులయిన మెయితీలకు కూడా కొండలు, అటవీ భూముల మీద హక్కు కల్పిస్తూ కొత్త చట్టం చేయడంతో అక్కడ మంటలు రాజుకున్నాయి. ఇదంతా బహిరంగ రహస్యమే. దీని వెనుక అంతకుమించిందేదో ఉందని కుకీ-జోలకు గట్టి అనుమానం. ఏడాదిన్నరగా అల్లర్లు చెలరేగుతున్నా మణిపూర్ మీద ప్రధాని కనీసం స్పందించలేదు. వారు మౌనంగా వుంటూనే పార్లమెటులో ఇంకో పని చేశారు. అంతర్జాతీయ సరిహద్దుల నుండి వంద కిలోమీటర్ల లోపు ఉన్న అటవీ భూముల్ని దేశ ప్రయోజనాలకు అవసరమైన వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాడుకునేలా చట్ట సవరణ చేశారు. ఇండియాకు ఏడు దేశాలతో అంతర్జాతీయ సరిహద్దులు ఉన్నాయి. వీటి పొడవు 15 వేల కిలోమీటర్లు. ఆ లెక్కన అటవీ భూముల సవరణ చట్టం కేటాయించిన భూముల విస్తీర్ణం దాదాపు 15 లక్షల చదరపు కిలోమీటర్లు. అంటే, 37 కోట్ల ఎకరాలు. ఇంతటి విస్తీర్ణమయిన భూమిని ఎవరి కోసం సేకరిస్తున్నారూ అనేది ఇప్పుడు చాలామందిని వేధిస్తున్న ప్రశ్న. దేశానికి వ్యూహాత్మక ప్రాజెక్టులంటే రక్షణ శాఖ ప్రాజెక్టులని ఎక్కువమంది భావిస్తారు. ఆదానీ, అంబానీలకు అవసరమైన భూముల్ని కూడ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు అవసరమైన వ్యూహాత్మక ప్రాజెక్టులుగా పరిగణించే వీలు లేకపోలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో మణిపూర్‌తో సహా అనేకం ఈ వంద కిలోమీటర్ల పరిధిలోకి వస్తాయి. అంటే వ్యూహాత్మక ప్రాజెక్టులు వస్తే ఈ రాష్ట్రాలు అంతరించిపోతాయి. దేశంలోని రేవు పట్టణాలన్నీ ఈ పరిధిలోనికే వస్తాయి. ఆ వంద కిలోమీటర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఎలాంటి అధికారాలు వుండవు. మణిపూర్ మీద ఎందుకింత ప్రత్యేక ఆసక్తి? అనేది ఎవరికయినా రావలసిన సందేహం. ఈ సందర్భంగా అనేక వాదనలు వినిపిస్తున్నాయి. మణిపూర్‌ను ఆనుకుని మయన్మార్, లావోస్, థాయిలాండ్ దేశాలున్నాయి. మెకాంగ్, రువాక్ నదులు ఇక్కడే కలుస్తాయి. ఈ మూడు దేశాల సరిహద్దులు కలిసే ప్రాంతానికి 'గోల్డెన్ ట్రయాంగిల్' (బంగారు త్రిభుజి) అనే పేరుంది. ఓపియం, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలకు ఇది ప్రపంచ కేంద్రం. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ సరిహద్దులు కలిసే ప్రాంతాన్ని 'గోల్డెన్ క్రిసెంట్' (బంగారు నెలవంక) అంటారు. అది సహజ మాదకద్రవ్యాల కేంద్రమయితే, 'బంగారు త్రిభుజి' సింథటిక్ మాదకద్రవ్యాల కేంద్రం. 'యాబా' అని పిలిచే మెథంఫెటమైన్ సింథటిక్ మాదకద్రవ్యం వాణిజ్యం ఇటీవల ఈ ప్రాంతంలో విపరీతంగా పెరిగింది. డ్రగ్స్‌తో పాటు ఆయుధాలు, కమర్షియల్ సెక్స్ రవాణాలకు ఇది ట్రాన్సిట్ పాయింట్. ప్రపంచ వాణిజ్యంలో నిజానికి ఆయుధాలకన్నా మాదకద్రవ్యాలది

# హెచ్ఎంపీవీ కలకలం




భారత్‌లో ఐదు కేసులు

బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో

వైరస్ బారిన పడ్డ ఐదుగురు శిశువులు

అందరూ నెలల వయసు చిన్నారులే!

భయపడొద్దు.. ఎలాంటి పరిస్థితినైనా

ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం: కేంద్రం

పాత వైరస్సే.. ఆందోళన అక్కర్లేదు: వైద్యులు

ప్రతి ఆస్పత్రిలో 20 పడకలు.. సీఎం ఆదేశం

బెంగళూరు, చెన్నై, అమరావతి, హైదరాబాద్,: కొద్దిరోజులుగా చైనాను కలవరపెడుతున్న 'హ్యూమన్ మెటాన్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ)'.. మన దేశంలోకీ అడుగుపెట్టింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారులు.. గుజరాత్‌లో ఒక శిశువు, చెన్నైలో మరో ఇద్దరు చిన్నారులు ఈ వైరస్ బారిన పడినట్టు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ప్రకటించింది. బెంగళూరులో.. బ్రాంకోన్యుమోనియాతో బాధపడుతున్న మూడు నెలల పాపను ఆస్పత్రిలో చేర్చగా, వైద్య పరీక్షల్లో హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. అయితే, ఆ పాపకు చికిత్స చేసి, డిశ్చార్జి కూడా చేసినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అదే ఆస్పత్రిలో.. అదే సమస్యతో బాధపడుతున్న ఎనిమిది నెలల వయసున్న బాబుకు కూడా హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. ఆ బాబుకు చికిత్స చేస్తున్నామని.. ప్రస్తుతం కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. అలాగే.. రాజస్థాన్‌లోని దుంగార్పూర్‌కు చెందిన రెండు నెలల వయసున్న బాబు శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు ఆ శిశువును అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. డిసెంబరు 26న ఆ బాలుడికి హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. తొలుత ఆ చిన్నారికి వెంటిలేటర్ చికిత్స అవసరమైందని.. ఇప్పుడతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే ఈ వైరస్ గురించి అంతగా ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఐసీఎంఆర్‌తోపాటు, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ నెట్‌వర్క్ వద్ద ఉన్న తాజా సమాచారం ప్రకారం.. దేశంలో ఫ్లూ తరహా కేసులు, తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల సంఖ్య అసాధారణ స్థాయిలో ఏమీ పెరగలేదని స్పష్టం చేసింది. అయినా, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని.. సంవత్సరం పొడుగునా హెచ్ఎంపీవీ వ్యాప్తి తీరును ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ పరిశీలిస్తూనే ఉంటాయని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా.. భయపడాల్సిన పని లేదని ప్రజలకు భరోసా ఇచ్చాయి. బెంగళూరులో గుర్తించినవి ఇప్పటికే దేశంలో ఉన్న పాత వైరస్ రకాలేనని.. అవి ప్రాణాంతకం కాదని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావ్ ప్రకటించారు. బెంగళూరులో రెండు కేసులు నమోదైన నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన భేటీ అయి పరిస్థితిని సమీక్షించారు. ఆ శిశువులిద్దరి ఆరోగ్యం సాధారణంగానే ఉందని తెలిపారు. ప్రజలందరూ సాధారణ ముందుజాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఈ వైరస్ ప్రధానంగా పిల్లలపై ప్రభావం చూపుతుందని.. సాధారణ జలుబు తరహా ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుందని, కొవిడ్-19 లాగా వ్యాపించదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైతే దీనికి సంబంధించి అసహజమైన పరిణామాలేవీ లేవు కాబట్టి.. ఈ వైరస‌వ్యాప్తి కట్టడికి కొవిడ్ తరహా ప్రోటోకాల్స్ పాటించాల్సిన అవసరం లేదని దినేశ్ గుండూరావ్ తేల్చిచెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది నెలల చిన్నారి కూడా మంగళవారం డిశ్చార్జ్ కానున్నట్టు ఆయన వెల్లడించారు. ఇక.. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని గుజరాత్ ఆరోగ్య మంత్రి రుషికేశ్ పటేల్ ప్రకటించారు. జనవరి 4నే దీనిపై ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించినట్టు తెలిపారు. మరోవైపు.. కేసుల సంఖ్య పెరిగినా ఎలాంటి ఇబ్బందీ లేకుండా చికిత్స చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఢిల్లీ ప్రభుత్వం దేశరాజధానిలోని ఆస్పత్రులకు సూచించింది.

### పాత వైరస్సే!

నాలుగేళ్ల క్రితం చైనాలో మొదలై ప్రపంచం మొత్తానికీ పాకి లక్షలాది ప్రాణాలు పోవడానికి కారణమైన 'సార్స్ కొవ్ 2' లాగా హెచ్ఎంపీవీ కొత్త వైరస్ కాదు. 2001లోనే గుర్తించిన 'కామన్ రెస్పిరేటరీ వైరస్' ఇది. చిన్నపిల్లల్లోనే కాదు.. రోగనిరోధక శక్తి సరిగ్గా లేకపోతే అన్ని వయసులవారిలో ఎగువ, దిగువ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. ఈ వైరస్ సోకితే.. జలుబులాంటి లక్షణాలు కనపడతాయి. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో చలికాలంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతుంటాయి. ఉదాహరణకు 2023లో ఆస్ట్రేలియాలో వారం వ్యవధిలోనే 1100కు పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే చైనాలో కూడా చలి ఎక్కువగా ఉన్న ఉత్తరాది ప్రాంతాల్లో హెచ్ఎంపీవీ కేసులు పెరిగాయి. కరోనా సృష్టించిన విలయం నేపథ్యంలో.. చైనాలో హెచ్ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయన్న వార్త ప్రపంచం మొత్తాన్నీ భయంలోకి నెట్టింది. ఇప్పటికే సీజనల్ వ్యాధిగా మారినందున.. హెర్డ్ ఇమ్యూనిటీ వచ్చేసి ఉంటుందని, ఇది కరోనాలాగా మహమ్మారిగా(పాండెమిక్) మారే ముప్పు లేదని వైద్యులు చెబుతున్నారు.

### తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలు

**తుమ్మేటప్పుడు, దగ్గేటప్పుడు నోటికి అడ్డంగా చేతి రుమాలు లేదా టిష్యూ పేపర్ పెట్టుకోవాలి.**

చేతులను తరచుగా సబ్బు, నీరు లేదా ఆల్కహాల్ బేస్డ్ శానిటైజర్‌తో 20 సెకన్లు శుభ్రం చేసుకోవాలి. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారు.. రద్దీప్రదేశాలకు వెళ్లకూడదు. ఒకవేళ బయటకు వెళ్లాల్సివస్తే నాణ్యమైన మాస్క్ ధరించాలి. వైరస్ సోకినవారు సైతం మాస్క్ ధరించి ఉండాలి. ఇతరులకు దూరంగా ఉండాలి (సెల్ఫ్ ఐసోలేషన్). పౌష్టికాహారం తీసుకోవాలి. మంచినీళ్లు ఎక్కువగా తాగుతుండాలి. మనం ఉండే చోట గాలి, వెలుతురు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కరచాలనాలు చేసుకోవడం ఆపేయాలి. ఒకరు వాడిన రుమాలు మరొకరు వాడకూడదు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారికి మరీ దగ్గరగా మెలగకూడదు. చేతులతో ముఖాన్ని కళ్లు-ముక్కు-నోటి భాగాలను పదేపదే తాకకుండా ఉండాలి.

### వ్యాప్తి ఇలా...

ఈ వైరస్ సోకినవారు తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా, ఆ తుంపర్లు పడిన ప్రాంతాలను/వస్తువులను ఇతరులు తాకడం వల్ల, వైరస్ బారిన పడ్డవారితో సన్నిహితంగా మెలగడం వల్ల.. ఇతరులకు సోకుతుంది. వైరస్ ఇన్‌క్యుబేషన్ పీరియడ్.. అంటే, అది శరీరంలో ప్రవేశించినప్పటి నుంచి లక్షణాలు కనిపించడానికి పట్టే సమయం.. 3 నుంచి 6 రోజులు. నవజాత శిశువులు, ఐదేళ్లలోపు పిల్లలు, ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే వృద్ధులు, హెచ్ఐవీ వంటివాటితో బాధపడేవారు, అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకుని రోగనిరోధకశక్తిని అణచివేసే మందులు వాడుతున్నవారు ఈ వైరస్ బారిన పడే ముప్పు ఎక్కువ.

### ఇవీ లక్షణాలు

సాధారణంగా మనకు జలుబు చేసినప్పుడు ఎలాంటి లక్షణాలు ఉంటాయో.. హెచ్ఎంపీవీ సోకినప్పుడు కూడా అవే లక్షణాలు కనిపిస్తాయి. జలుబు, దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు రెండు నుంచి ఐదు రోజులపాటు ఉండి, ఆ తర్వాత తగ్గిపోతాయి. అయితే.. రోగనిరోధక శక్తి బలంగా లేని పసివారికి, వృద్ధులకు ఈ వైరస్ సోకితే వారు న్యూమోనియా, బ్రాంకైటిస్ బారిన పడే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలంలో వచ్చే చాలారకాల సీజనల్ ఇన్ఫెక్షన్ల వంటిదే కాబట్టి దీని విషయంలో కూడా సాధారణ ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే సరిపోతుందని వారు పేర్కొంటున్నారు. "హెచ్ఎంపీవీ ఏమీ కొత్త వైరస్ కాదు. ఇది మనదేశంలో ఉన్న పాత వైరస్సే. ఏటా కొంత మంది దీనిబారిన పడతారు. కాబట్టి ఆందోళన చెందాల్సిన పని లేదు. ప్రజలందరూ సాధారణ ముందుజాగ్రత్తచర్యలు పాటిస్తే చాలు. ఈ వైరస్ వ్యాప్తి కట్టడికి కొవిడ్ తరహా ప్రోటోకాల్స్ అవసరం లేదు"

# ఐదేళ్లలో రూ.370 కోట్లకు కుచ్చుటోపీ!




కడప వ్యాపారుల సిండికేట్ నయా దందా

బెరైటీస్ సరఫరాలో గోల్‌మాల్

సీ గ్రేడ్ కొని బీ గ్రేడ్‌గా అమ్మకం

ఎండీసీ నుంచి టన్ను రూ.2 వేల చొప్పున కొనుగోలు

ప్రాసెస్ చేసి 12 వేలకు అమ్మకం

టన్నుపై రూ.5,426 మేర దోపిడీ

జగన్ పాలనలో దర్జాగా దగా

కార్పొరేషన్ అధికారులూ కుమ్మక్కు

తెర వెనుక కడప వైసీపీ నేత పాత్ర

కడప జిల్లాకు చెందిన కొందరు వైసీపీ నేతలు ఏపీఎండీసీకి కోట్లాది రూపాయలు ఎగవేసిన సంగతి తెలిసిందే. అలాగే అదే జిల్లాకు చెందిన కొందరు వ్యాపారులు కేంద్ర సంస్థ ఓఎన్‌జీసీని రూ.370 కోట్ల మేర మోసం చేశారు. ఏపీఎండీసీ నుంచి తక్కువ నాణ్యత గల బెరైటీస్ ను కొనుగోలు చేసి ఎక్కువ గ్రేడ్ పేరిట అత్యధిక ధరకు ఓఎన్‌జీసీకి అంటగడుతున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. జగన్ ప్రభుత్వంలో బెరైటీస్ సిండికేట్ వ్యాపారులు అడ్డగోలుగా దోచుకున్నారు. కొందరు ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ(ఏపీఎండీసీ)ను మోసం చేసి బెరైటీస్ తీసుకెళ్తే.. మరి కొందరు ఏకంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)కే కుచ్చుటోపీ పెట్టారు. గత ఐదేళ్ల వ్యవధిలో రూ.370 కోట్ల మేర ఓఎన్‌జీసీని మోసం చేశారు. ఇది ప్రాథమిక అంచనానే. ఈ ఉదంతంపై సమగ్ర విచారణ చేస్తే ఆ విలువ రెట్టింపయ్యే అవకాశముందని సీనియర్ అధికారులు చెబుతున్నారు. తక్కువ నాణ్యత ఉన్న సీడీడబ్ల్యూ గ్రేడ్‌ను ఏపీఎండీసీ దగ్గర కొని, బీ గ్రేడ్ పౌడర్ పేరిట ఓఎన్‌జీసీకి సరఫరా చేశారు. కడప జిల్లాకు చెందిన ఓ సిండికేట్ మోసానికి ఓఎన్‌జీసీలోని కొందరు పెద్ద అధికారులు కూడా సహకరించారు.ఇంటిదొంగల అండతో కేంద్ర సంస్థకు తీవ్ర నష్టం చేకూర్చారు. కార్పొరేషన్ భద్రతా ప్రమాణాలను ప్రమాదంలో పడేశారు. ఏపీఎండీసీకి కూడా ఆర్థికంగా నష్టం చేకూర్చారు. ఏపీఎండీసీలోని కొన్ని కీలక ఫైళ్లను పరిశీలించినప్పుడు కేంద్ర సంస్థకు సరఫరా చేసిన బెరైటీస్ వివరాలేవీ కనిపించకపోవడంతో ఈ దోపిడీ గుట్టు రట్టయింది.

### నయా దోపిడీ

సాధారణంగా బీ గ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ.13,067 రూపాయలు ఉంటుంది. అయితే కొందరు కడప వ్యాపారులు తాము రూ.11,926కే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి చెప్పారు. అంటే... మార్కెట్ రేటుతో పోలిస్తే తాము రూ.1,141 నష్టాన్ని భరించి సరఫరా చేస్తామని నివేదించారు. వాస్తవానికి బీ గ్రేడ్ బైరటీస్ టన్ను ధర రూ.7,800 ఉంటుంది. రవాణా, ప్రాసెసింగ్, ప్యాకింగ్, ఇత ర బెనిఫిసియేషన్ చార్జీలతో కలిపి రూ.13,067 అవుతుందని ఎండీసీ లెక్కలు చెబుతున్నాయి. కానీ వ్యాపారులు మార్కెట్ రేటు కంటే తక్కువకే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి ఆఫర్ ఇచ్చాయి. ఇలా గత ఐదేళ్లుగా ముగ్గురాయి పౌడర్‌ను సరఫరా చేస్తున్నాయి. ఏ వ్యాపారి అయినా తనకు పది రూపాయలు లాభం వచ్చేలా వ్యాపారం చేస్తాడు. మార్కెట్ రేటు కంటే కాస్త ఎక్కువ లేదా దానికి సమానమైన ధరకు సరుకును అమ్మాలని కోరుకుంటారు. అంతేకానీ నష్టం వచ్చేలా ఎవరూ వ్యాపారం చేయరు. ఎండీఎల్ లైసెన్స్ కలిగి వ్యాపారుల అవతారం ఎత్తిన వైసీపీ నేతలు కొందరు మోసం, నయవంచన, దగాతో వ్యాపారాన్ని చేస్తున్నారు. వాస్తవానికి ఓ వైసీపీ నేత కనుసన్నల్లోని ఈ సిండికేట్ ఓఎన్‌జీసీకి సరఫరా చేసేది బీ గ్రేడ్ 4.10 కాదు. సీడీడబ్ల్యూ గ్రేడ్ (3.7 -3.6 )పౌడర్‌నే సరఫరా చేస్తున్నారు. ఇది ముగ్గురాయిలో అతి తక్కువ నాణ్యత కలిగినది. బ్లోఅవుట్ ఆపరేషన్స్‌కు పెద్దగా వినియోగించరు. బెరైటీస్ ను ప్రాసెస్ చేసే క్రమంలో వచ్చే వేస్టేజీని కూడా ఇందులోనే కలిపేస్తారు. దీని విలువ టన్నుకు 2 వేల రూపాయల లోపే ఉంటుంది. వ్యాపారులు ఎండీసీతో పాటు మిల్లుల నుంచి నాసిరకం ముగ్గురాయిని కొనుగోలు చేసి ప్రాసెస్ చేసి ఓఎన్‌జీసీకి సరఫరా చేస్తున్నారు. ఇందుకు వీరికి అవుతున్న మొత్తం ఖర్చు 5,500 రూపాయలు. ఇందులోనే రవాణా, లోడింగ్, ప్యాకింగ్, ప్రాసెసింగ్ వంటి ఖర్చులు ఉన్నాయి. అంటే.. బీ గ్రేడ్ పేరిట ఓఎన్‌జీసీకి సీడీడబ్ల్యూ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేయడం వల్ల వ్యాపారులకు టన్నుకు రూ.5,426 మిగులుతోంది.ఏటా 1.20 లక్షల టన్నుల మేర ఓఎన్‌జీసీకి ముగ్గురాయిని సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు ఏటా 69.55 కోట్ల రూపాయలు ఓఎన్‌జీసీ నుంచి అదనంగా బిల్లులు పొందుతున్నారు. ఇలా గత ఐదేళ్ల కాలంలో రూ.347.76 కోట్ల మేర ఓఎన్‌జీసీ నుంచి అప్పనంగా దోచుకున్నారు. ఓఎన్‌జీసీలోని కొందరు పెద్దలు ఇక్కడి వ్యాపారులతో కుమ్మక్కై సీడీడబ్ల్యూ గ్రేడ్‌ను బీ గ్రేడ్‌గా నమోదు చేయించి పౌడర్‌ను తీసుకుంటున్నట్లుగా వెలుగుచూసింది. వ్యాపారులు ఏ కంపెనీకైనా బీ గ్రేడ్ బెరైటీసను పౌడర్ రూపంలో సరఫరా చేసి ఉంటే అది ఏపీఎండీసీలో రికార్డు అవుతుంది. కానీ గత ఐదేళ్ల కాలంలో ఓఎన్‌జీసీకి బీ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేసినట్లుగా ఒక్క రికార్డు కూడా అందుబాటులో లేదు.

### తెరవెనుక కడప నేత

ఈ సిండికేట్‌లో కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత కంపెనీ ఉంది. గతంలో మంగంపేటలోని ఎండీ సీ స్టాక్‌పాయింట్ల నుంచి సీడీడబ్ల్యూ ముగ్గురాయి పేరిట 2 లక్షల టన్నుల ఏ గ్రేడ్ సరుకును ఎత్తుకెళ్లిపోయారు. ఇది విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయినా నా టి సీఎం జగన్ అస్మదీయుడు అనే కారణంతో ఏ చర్యలు తీసుకోకుండా వదిలేసింది. ఆయన నేతృత్వంలోని కంపెనీ కొందరు వ్యాపారులతో సిండికేట్ చేయించి కేంద్ర సంస్థనే బురిడీ కొట్టిస్తోంది. కేంద్ర సంస్థ ఈ మోసాన్ని ఇప్పటికైనా కనిపెట్టాల్సి ఉంది.

### బెరైటీస్‌ను ఎందుకు వాడుతారంటే..

దేశంలో ఆయిల్ ఇండియా కార్పొరేషన్(ఓఐఎల్), ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)లు భారీగా బెరైటీసను వాడుతున్నా యి. ఆయిల్ బావుల నుంచి ఇంధనం తవ్వి తీసే క్రమంలో భూ ఉత్పాతాన్ని తగ్గించడానికి, భారీ విస్ఫోటనాలు నిరోధించేందుకు బి గ్రేడ్ ముగ్గురాయి(బెరైటీస్ 4.10 ఎస్‌జీ)ని వాడుతారు. చక్కటి కూలంట్‌గా ఈ పౌడర్ పనిచేస్తుంది. అందుకే 4.10 బెరైటీస్ పౌడర్‌కు విలువ ఎక్కువ. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి డిమాండ్ ఉంది. అంతర్జాతీయ కంపెనీలు ఏ గ్రేడ్ 4.2, బీ గ్రేడ్ 4.10ను కొనుగోలు చేస్తాయి. దేశీయంగా ఓఐఎల్, ఓఎన్‌జీసీలకు కడప జిల్లా నుంచి కొందరు వ్యాపారులు బీ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేస్తున్నారు. మార్కెట్లో బీ గ్రేడ్ బెరైటీస్ టన్ను ధర రూ.13,067. కానీ వ్యాపారులు రూ.11,926కే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి ఆఫర్ చేశారు. అంటే.. మార్కెట్ రేటు కంటే రూ.1,141 నష్టానికి..! ఇక్కడే అసలు కిటుకు ఉంది. ఏపీఎండీసీ నుంచి వ్యాపారులు తక్కువ నాణ్యత గల బెరైటీస్‌ను టన్ను రూ.2 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ప్రాసెస్ చేసి పౌడర్‌గా మార్చి ఓఎన్‌జీసీకి సరఫరా చేస్తున్నారు. ప్రాసెసతో పాటు రవాణా, లోడింగ్, ప్యాకింగ్ వంటి ఖర్చులన్నీ కలిపి టన్నుకు రూ.5,500 ఖర్చు అవుతుంది. బీ గ్రేడ్ పేరిట సీడీడబ్ల్యూ గ్రేడ్ బెరైటీస్‌ను సరఫరా చేయడం వల్ల టన్నుకు రూ.5,426 మిగులుతోంది. జగన్ హయాం నుంచి గత ఐదేళ్లుగా ఈ దందా సాగుతోంది. ఏటా 1.20 లక్షల టన్నుల మేర ఓఎన్‌జీసీకి బెరైటీస్ ను సరఫరా చేస్తున్నారు. ఓఎన్‌జీసీ నుంచి అదనంగా బిల్లులు పొందుతున్నారు. కార్పొరేషన్‌లోని కొందరు పెద్దలు వ్యాపారులతో కుమ్మక్కయ్యారు. ఈ వ్యవహారంలో కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత పాత్ర ఉన్నట్టు తెలుస్తోంది.

# ఖగోళంలో ఏం జరుగుతోంది
# వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్ 9 ఏమైపోయింది



ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి చీకటివేళ ఆకసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండ వచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి. అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు. సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు. వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది. తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్స్యుబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు. వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు. ప్లానెట్ 9 ఎలా ఆవిర్భవించిందిప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి. 1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు. 2 మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది. 3 వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో ఊహ. 4 సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాట. వలయంలో కలవరంసౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి కైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే కైపర్ బెల్టులో ఉన్న సెడ్‌నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు. ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5-6 రెట్లు బరువుగా ఉంటుందని, 2-4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చనీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం. ఈ గ్రహం, సూర్యుడి చుట్టూ తిరిగేందుకు పది నుంచి 20 వేల సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా. భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరాన్ని ఆస్ట్రనామికల్ యూనిట్‌గా పేర్కొంటారు. ఖగోళ దూరాలను ఈ లెక్కతో పోలుస్తారు. మన భూమి నుంచి ఈ తొమ్మిదో గ్రహం 400-800 ల దూరంలో ఉందని అంటున్నారు. భూమి లాగానే ఈ తొమ్మిదో గ్రహం కూడా సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతున్నది. రాతి చుట్టూ గడ్డకట్టుకున్న మంచుతో ఈ గ్రహం




కప్పబడి ఉందని ఊహిస్తున్నారు. అతుకుల వెతుకులాటసాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. సూపర్ కంప్యూటర్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల ద్వారా ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న ఖగోళ చిత్రాలన్నిటినీ పరిశీలిస్తూ ప్లానెట్ 9 కక్ష్య అని ఊహించే ప్రాంతంలో ఏదైనా వస్తువు కనిపిస్తుందేమో చూస్తున్నారు. హవాయి ద్వీపంలో మౌనాకి అనే నిద్రాణ అగ్నిపర్వతం మీద సుబారు టెలిస్కోప్ ఉంది. ప్రపంచంలో అతి పెద్ద దూరదర్శినులలో ఇదీ ఒకటి. ఇక్కడినుంచి తరచూ ప్లానెట్ 9 ఉనికిని గుర్తించే ప్రయత్నం జరుగుతున్నది. చిలీలో వేరా రూబిన్ నక్షత్రశా భూమి నుంచి కనిపించే ఆకాశం మొత్తాన్నీ దశలవారీగా చిత్రీకరించింది. ఆ డేటాను ఉపయోగించుకుని ప్లానెట్ 9 ఆనవాళ్లను గమనిస్తున్నారు. ఈ గ్రహం ప్రయాణిస్తున్నది అని ఊహిస్తున్న కక్ష్యలోని గ్రహశకలాలు, తోకచుక్కల్ని నిశితంగా గమనిస్తే%8ా% వాటి మీద కచ్చితంగా ప్లానెట్ 9 ప్రభావం కనిపిస్తుంది. శాస్త్రవేత్తలు అదే చేస్తున్నారు. తక్కువ కాంతి ఉన్న ఖగోళ వస్తువులను కనుగొనేందుకు రేడియేషన్‌తో పనిచేసే టెలిస్కోపులను ఉపయోగిస్తారు. వెలుతురు లేకున్నా చల్లదనమో, వేడో ఉంటుంది కదా! ఇన్‌ఫ్రారెడ్ కిరణాల ద్వారా ఈ ఉష్ణోగ్రతలను పసిగట్టి, అక్కడ ఓ గ్రహమో, గ్రహశకలమో ఉన్నట్టు నిర్ధారించవచ్చు. ఈ సాంకేతికతతో పనిచేసే అధునాతన టెలిస్కోపులతో ప్లానెట్ నైన్ ఉనికిని గమనించే ప్రయత్నం జరుగుతున్నదిగ్రహరాజు సూర్యుడువేద వ్మాయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని కోల్పోతాయని.. గ్రహరాజు ప్రభావం అలాంటిదని పలు జ్యోతిష గ్రంథాలు పేర్కొన్నాయి. ముందే కనుగొన్న భారతీయుడు? నెప్ట్యూన్ ఆవలి గ్రహం గురించి ఇంతలా చర్చ జరుగుతున్న సమయంలో వందేండ్ల క్రితం ఓ భారతీయ ఖగోళ శాస్త్రవేత్త ప్రతిపాదించిన సిద్ధాంతం తెర మీదకు వచ్చింది. 1911లోనే వెంకటేశ్ కేటకర్ అనే శాస్త్రవేత్త, నెప్ట్యూన్‌కి ఆవల మరో రెండు గ్రహాలు ఉన్నాయని చెప్పడమే కాకుండా వాటికి బ్రహ్మ, విష్ణు అని పేర్లు కూడా పెట్టాడు. ఫ్రెంచ్ ఖగోళ పత్రికలో ఈ సిద్ధాంతాన్ని ప్రచురించారు కూడా! ఈ వ్యాసం వెలుగులోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత ప్లూటో గ్రహాన్ని కనుగొన్నారు. ఆశ్చర్యం ఏమిటంటే సూర్యుడి నుంచి ప్లూటో వరకు ఉన్న దూరం, సూర్యుడి చుట్టూ అది తిరిగే సమయం వెంకటేశ్ సూచించిన లెక్కలకు చాలా దగ్గరగా ఉండటం. మరి రెండో గ్రహం గురించి వెంకటేశ్ అంచనా నిజమో కాదో తెలియాలంటే, దాని ఉనికి గురించి పూర్తి సమాచారం రావాల్సిందే. దురదృష్టం ఏమిటంటే ఈ శాస్త్రవేత్త గురించి ఇటు ప్రజలకు కానీ, అటు వైజ్ఞానిక లోకానికి కానీ తెలియకపోవడం. పాపం ప్లూటోనెప్ట్యూన్ గతిలో మార్పులకు కారణం ప్లూటోనే అని నిర్ధారించుకుంటే, మరో గ్రహం గురించిన ఆలోచన వచ్చేదే కాదు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని గ్రహించారు శాస్త్రవేత్తలు. ఓ గ్రహానికి ఉండాల్సిన- గుండ్రంగా ఉండటం, సూర్యుని చుట్టూ తిరగడం అనే లక్షణాలు ప్లూటోకి ఉన్నప్పటికీ%8ా% దాని దారిలో ఎలాంటి అడ్డంకులూ లేకుండా చేసుకునేంత శక్తి లేదు. ఓ గ్రహానికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఇదే. ఒకవేళ ప్లూటోను కనుక గ్రహంగా గుర్తిస్తే%8ా% కైపర్ బెల్టులోని సెడ్‌నా, ఎరిల్ లాంటి ఇతర మరుగుజ్జు గ్రహాలను కూడా గుర్తించాల్సి ఉంటుంది! రోచ్ లిమిట్‌రెండు ఖగోళ వస్తువుల మధ్య కనీస దూరానికి సంబంధించిన పరిమితిని రోచ్ లిమిట్ సూచిస్తుంది. ఒక చిన్న ఖగోళ వస్తువు మరో పెద్ద వస్తువు గురుత్వాకర్షణకు లోను కావద్దొంటే%8ా% పెద్ద వస్తువు వ్యాసార్ధంతో పోలిస్తే చిన్న వస్తువు కనీసం రెండున్నర రెట్లు ఎక్కువ దూరంలో ఉండాలి. లేకుంటే చిన్న వస్తువు పెద్దదాని ఆకర్షణకు లోనవుతుంది. ఉదాహరణకు శని గ్రహం చుట్టూ ఉండే వలయాలు. శని గ్రహానికి చెందిన ఓ ఉపగ్రహం మధ్య దూరం శని గ్రహం వ్యాసంతో పోలిస్తే రెండున్నర రెట్ల కంటే తక్కువగా ఉండటంతో అది కాస్తా విచ్ఛిన్నమైపోయింది. ఆ భాగాలే శని గ్రహం చుట్టూ వలయాలుగా తిరుగుతున్నాయేమో అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ సిద్ధాంతాన్ని పందొమ్మిదో శతాబ్దానికి చెందిన ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు ఎడ్వర్డ్ రోచ్ ప్రతిపాదించాడు. అయితే ఇది భూమి చుట్టూ తిరిగే చాలా చిన్న పరిమాణంలో ఉండే కృత్రిమ ఉపగ్రహాలకు వర్తించదు. ఉన్నట్టా లేనట్టా! ఖగోళాన్ని దుర్భిణి వేసి గాలిస్తున్నా ప్లానెట్ 9 కనిపించడం లేదు. నెప్ట్యూన్ దాటి వెళ్లిన వాయేజర్ 2, న్యూ హొరైజాన్స్ అనే వ్యోమనౌకలక అక్కడ ఓ భారీ గ్రహం ఉన్న ఆనవాళ్లు కనిపించలేదు. అలాగని దాని ఉనికిని కొట్టిపారేద్దామంటేకైపర్ బెల్టులో ఉన్న వస్తువుల వింత ప్రవర్తనకు కారణం ఏమిటి? ఈ ప్రశ్నకు ప్లానెట్ 9 కాకుండా ఇతర కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు శాస్త్రవేత్తలు. కైపర్ బెల్టులో లెక్కలేనన్ని మరుగుజ్జు గ్రహాలు, శకలాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటి కక్ష్య ఒకేలా సాగడం యాదృచ్ఛికం కావచ్చు. వలయాకారంలో ఎన్నో వస్తువులుప్రయాణిస్తున్నప్పుడు, వాటిలోని కొన్ని భాగాలు ఆ వలయంతోపాటు సాగుతాయి. అదేమీ అసాధారణం కాదు. కైపర్ బెల్టులో నెలకొన్న పరిస్థితులకు కారణం ప్లానెట్ 9 మాత్రమే కాకపోవచ్చు అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఇది ఫలానా చోట ఉంది, ఇంత వైశాల్యంతో ఉంది అని వేసే ంచనాలు నిజం కాకపోవచ్చు అన్నది వారి వాదన. దానికి కారణం మరో గ్రహం కావచ్చు. అది మరింత దగ్గరగానో, చాలా దూరంలోనో ఉండవచ్చు. కోజొయ్ మెకానిజం అనే సిద్ధాంతం చెప్పేదేంటంటే%8ా% కొన్ని ఖగోళ వస్తువులు పరస్పర ఆకర్షణతో కలిసి తిరిగే అవకాశం ఉంది. దీనికి ప్లానెట్ 9 ప్రభావమే కారణం కానవసరం లేదు. ఈ కైపర్ బెల్టులోని వస్తువులను ఆకర్షిస్తున్న ప్లానెట్ 9 అసలు ఓ గ్రహమే కాకపోతే ఇంకేమిటి? అనే ప్రశ్న కూడా వస్తోంది. కృష్ణబిలాలు కూడా తమ చుట్టూ ఉన్న వాతావరణం మీద ఇలాంటి ప్రభావమే చూపిస్తాయి. కృష్ణబిలాలు కాంతిని సైతం మింగేస్తాయి కాబట్టి, వాటిని కనిపెట్టడం అంత తేలిక కాదు. ఎంత ప్రయత్నిస్తున్నా ప్లానెట్ 9 కనిపించకపోవడానికి కారణం ఇదేనేమో అని ఓ అనుమానం! ప్లానెట్ 10 కూడా ఉంటుందాప్లానెట్ 9 కైపర్ బెల్టులో భాగంగానో, దానికి సమీపంగానో ఉండవచ్చు. కానీ



అక్కడితో సౌర కుటుంబం అంతమవదు. ఈ వలయానికి ఆవల మరో గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. కైపర్ బెల్ట్ ఒక్కసారిగా అంతమైపోయి, తర్వాత అంతా నిర్మానుష్యంగా ఉండటానికి కారణంఆ గ్రహమే అంటున్నారు. సౌర కుటుంబం చుట్టూ కైపర్ బెల్ట్ ఉంటే, మరింత దూరంలో ఊర్ట్ క్లౌడ్ అనే మరో వలయం ఉంటుంది. గడ్డకట్టిన వాయువులు, గ్రహశకలాలతో నిండి ఉండే ప్రదేశమిది. కొన్ని తోకచుక్కలు ఆవిర్భవించేది ఇక్కడే. ఇందులో టైకీ అనే ఓ భారీ గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. పేరుతో నాసా ఖగోళ శాస్త్రం పట్ల ఆసక్తి ఉన్నవారితో రకరకాల ప్రాజెక్టులు చేపడుతున్నది. నెప్ట్యూన్ ఆవల గ్రహాల ఉనికిని కనుక్కోవడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా రకరకాల గ్రహాలఉనికి బయటపడుతున్నది కానీ వాటిలో చెప్పుకోదగ్గవి ఏవీ తోచడం లేదు. మొత్తానికి ప్లానెట్ 9 ఉందనే అనుమానం చాలా బలంగానే ఉంది. అందుకు అనుకూలంగా, ప్రతికూలంగా ఎన్నో సాక్ష్యాలూ ఉన్నాయి. మనిషి అల్పసంతోషి. ఓ కొత్త గ్రహం ఉందని తెలిసినప్పుడు%8ా% దానివల్ల ఎలాంటి ఉపయోగం లేకున్నా ఓ తెలియని సంతోషానికి గురవుతాడు. అందుకే అందరూ ప్లానెట్ 9 ఉనికి పట్ల ఆశగా ఉన్నారు. ఒకవేళ మనం చెప్పుకొన్న చోట, ఊహించిన పరిమాణంలో ప్లానెట్ 9 లేకున్నా%8ా% సౌర కుటుంబపు అంచుల లోపల ఏదో ఒక కొత్త గ్రహం దొరికేందుకు మాత్రం చాలా అవకాశాలే ఉన్నాయి. విశ్వానికి ఉన్న ప్రత్యేకతే అది. అందులో రాశికి కొదవ లేదు. రహస్యాలకు అంతం ఉండదు. అంతేకాదు%8ా% బ్రహ్మాండాన్ని గమనించినప్పుడు, పరిశోధిస్తున్నప్పుడు మనం ఎంత సామాన్యులమో కూడా తెలిసొస్తుంది!

## స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నారా.. వీటిపై దృష్టిసారించండి



స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌పై నిపుణుల సలహాదేశీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలనుకునే మదుపరులు.. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారించాలని మెజారిటీ నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవలే మునుపెన్నడూ లేనివిధంగా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 76,000 మార్కును, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 23,100 స్థాయిని తాకిన విషయం తెలిసిందే. దీంతో ఈ ర్యాలీ వెనుక ఆకర్షణీయమైన కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు, బలమైన ఆర్థికాంశాలున్నాయని ఎక్స్‌పర్ట్స్ విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలోనే రిటైల్ ఇన్వెస్టర్లు.. క్వాలిటీ స్టాక్స్‌ను కొనేందుకున్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా సలహా ఇస్తున్నారు. కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్లు ఐదేండ్ల క్రితంతో పోల్చితే క్లీన్‌గా ఉన్నాయని, విస్తరణకు వీలు కూడా ఉందంటున్న విశ్లేషకులు.. ఈ కంపెనీల షేర్లలో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని కూడా చెప్తున్నారు. కాగా, ఎన్నికలు, ఫలితాల దృష్ట్యా కొద్ది రోజుల వరకు మార్కెట్లలో ఒడిదొడుకులు తప్పవని కూడా పేర్కొంటున్నారు. ఈ రంగాల్లో..ఆటోమోటివ్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్స్యూమర్ డిస్క్రిషియనరీ షేర్లు ఆకర్షణీయంగా ఉన్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్స్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, కెమిక్సల్ రంగాల షేర్లలోనూ పెట్టుబడులకు వీలున్నది. కాబట్టి ఇన్వెస్టర్లు తమ ఆర్థిక లక్ష్యాలకు, అందుబాటులో ఉన్న నగదు నిల్వలకు, రిస్క్‌ను భరించే స్థాయికి అనుగుణంగా పెట్టుబడులకు వెళ్లవచ్చు. నిజానికి ఈ ఏడాదిలో ఇప్పటిదాకా బీఎస్ఈ సెన్సెక్స్ 4 శాతం వరకు పుంజుకున్నది. భారతీయ ఈక్విటీల్లో నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నా సూచీలు రికార్డు గరిష్ఠాలకు చేరడం కలిసొచ్చే అంశమేనని చెప్పవచ్చు. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా ఎఫ్‌పీఐలు దాదాపు రూ.21,000 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు మరి. కంపెనీలు తమ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తున్నాయి. చాలా సంస్థలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. రిటైల్ ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక పెట్టుబడులకే వెళ్లాలి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను పరిశీలించవచ్చు. అవకాశాలను సద్వినియోగం చేసుకుని లాభాలను ఆర్జించవచ్చు. -తేజస్ ఖోడే, ఫేర్స్ వ్యవస్థాపక సీఈవోస్టాక్ మార్కెట్లు పెరగడం వెనుక బలమైన కారణాలే ఉన్నాయి. కనుక ఇది నిలకడైన ర్యాలీగానే చెప్పుకోవచ్చు. మున్ముందు సూచీలు మరింతగా పెరిగే వీలుందనే అనుకుంటున్నా. కాబట్టి దీర్ఘకాలిక పెట్టుబడులకు అనువుగానే భావించవచ్చు. ఇక ఈక్విటీల్లో రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం తక్కువగా ఉన్నది. ఇంకా పెరగాలి -ఉపాసన భరద్వాజ్, కొటక్ మహీంద్రా బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్తపోర్ట్‌ఫోలియోల్లో వైవిధ్యం, బలమైన మూలాలున్న క్వాలిటీ స్టాక్స్‌లో పెట్టుబడులు, ఊహాజనిత ట్రేడింగ్‌కు దూరంగా ఉండటం వల్ల స్టాక్ మార్కెట్ రిస్క్‌లను మదుపరులు అధిగమించవచ్చు. ముఖ్యంగా స్వల్పకాలిక పెట్టుబడులకు వెళ్లకుండా కనీసం 2-3 ఏట్కండ్లైనా దీర్ఘకాలిక పెట్టుబడులకు వెళ్లాలి. -వినాయక్ మెహెతా, ఇన్ఫినిటీ గ్రూప్ వ్యవస్థాపక డైరెక్టర్

## ఏప్రిల్‌లో 71 లక్షల భారత యూజర్ల ఖాతాలపై వాట్సాప్ వేటు




ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ మెషీన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ ఉపయోగించి అనుమానాస్పద ఖాతాలను గుర్తించి నిషేధిస్తోంది. స్కామర్స్, ప్రైవసీ పాలసీలను ఉల్లంఘించిన లక్షలాది ఇండియన్ యూజర్స్‌ను వాట్సాప్ నిషేధించింది. వాట్సాప్ తన తాజా భారత్ మంత్లీ రిపోర్ట్‌లో ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ పలు వివరాలు వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్30 మధ్య నిబంధనలను ఉల్లంఘించిన దాదాపు 71 లక్షల భారత యూజర్లను నిషేధించినట్టు పేర్కొంది. తమ ప్లాట్‌ఫాం దుర్వినియోగం నివారించి మెరుగ్గా రూపొందించేందుకు వీలుగా ఈ చర్యలు చేపట్టినట్టు వెల్లడించింది. యూజర్లు తమ నిబంధనలను ఉల్లంఘించడం కొనసాగిస్తే మరిన్ని బ్యాన్స్ అమలుచేయక తప్పదని స్పష్టం చేసింది. ఏప్రిల్‌లో ఏకంగా 71,82,000 అకౌంట్స్‌ను వాట్సాప్ బ్యాన్ చేసింది. వీటిలో 13,02,000 ఖాతాలను ఎలాంటి ఫిర్యాదులు రాకముందే బ్యాన్ చేయడం విశేషం. తమ ప్లాట్‌ఫాం వేదికగా ఇతర యూజర్లకు ఇబ్బందులు, వేధింపులు ఎదురుకాకముందే అనుమానిత ఖాతాలను గుర్తించి వాటిని వాట్సాప్ బ్యాన్ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అకౌంట్ సపోర్ట్, బ్యాన్ అభ్యర్ధనలు, ప్రోడక్ట్ సపోర్ట్, భద్రతా ఆందోళనల వంటి వివిధ అంశాలపై 10,554 యూజర్ రిపోర్ట్స్‌ను కంపెనీ స్వీకరించింది.

## అమూల్ బాటలోనే మదర్ డెయిరీ లీటరు పాలపై రూ.2 పెంపు




ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ మదర్ డెయిరీ మళ్లీ పాల ధరలు పెంచేసింది అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు మదర్ డెయిరీ సోమవారం తెలిపింది. గత 15 నెలలుగా ఇన్‌పుట్ కాస్ట్ పెరగడంతో పాల ధరలు పెంచక తప్పలేదని పేర్కొంది. పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా సోమవారం నుంచే (జూన్ 3) అమల్లోకి వస్తాయని తెలిపింది. తాజా పెంపుతో టోకెన్ మిల్క్ (బల్క్ వెండెడ్ మిల్క్) లీటర్ ధర రూ.2 పెరిగి రూ.52 నుంచి రూ.54కు చేరింది. అదే సమయంలో టోన్డ్ మిల్క్ లీటర్ ధర రూ.54 నుంచి రూ.56కు, ఆవు పాల ధర రూ.56 నుంచి రూ.58కి, ఫుల్ క్రీమ్ మిల్క్ ధర రూ.66 నుంచి రూ.68కి, గేదె పాలు లీటరు ధర రూ.70 నుంచి రూ.72కు డబుల్ టోన్డ్ మిల్క్ ధర రూ.48 నుంచి రూ.50కి పెరిగింది. మరోవైపు గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ పాల ధరలను పెంచేసిన విషయం తెలిసిందే. అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు 'అమూల్' బ్రాండ్‌తో డెయిరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆదివారం ప్రకటించింది. అమూల్ బాటలోనే మదర్ డెయిరీ కూడా పాల ఉత్పత్తులను తాజాగా పెంచింది. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న వార్తల నేపథ్యంలో రెండు సంస్థలు పాల ధరలను పెంచడం గమనార్హం.

## ఎగ్జిట్ పోల్స్ జోష్.. భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ దేశంలో మూడోసారి అధికారంలోకి వస్తుందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతోప్రారంభమయ్యాయి. మోదీ వేవ్ తో సూచీలు సరికొత్త చరిత్ర సృష్టించాయి. రికార్డు స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. సోమవారం ఉదయం సెన్సెక్స్ ఏకంగా 2,000 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడింగ్ మొదలుపెట్టగా.. నిఫ్టీ ఆరంభంలోనే 600 పాయింట్లకు పైగా పుంజుకుంది. ప్రస్తుతం సెన్సెక్స్ 2,082 పాయింట్లు పెరిగి రూ. 76,043 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక నిఫ్టీ 650 పాయింట్లు లాభపడి 23,175 వద్ద కొనసాగుతోంది. అంతకుముందు సెన్సెక్స్ 76,738.89 దగ్గర, నిఫ్టీ 23,338.70 వద్ద రికార్డు గరిష్టాన్ని నమోదు చేశాయి. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83 వద్ద ప్రారంభమైంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకింగ్ షేర్లు భారీ లాభాల్లో ఉన్నాయి. పవర్ గ్రిడ్, అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఎం అండ్ ఎం, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రియలన్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఈ స్టాక్స్ 3 నుండి 7 శాతం లాభాలబాటలో ఉన్నాయి.

## ఫలితాలే దిక్సూచి



గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలనే చవిచూశాయి. లోక్‌సభ ఎన్నికల భయాల నడుమ మదుపరులు లాభాల స్వీకరణకే పెద్దపీట వేశారు. దీంతో అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,449.08 పాయింట్లు క్షీణించి 73,961.31 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 426.40 పాయింట్లు పతనమై 22,530.70 దగ్గర నిలిచింది. ఈ క్రమంలో ఈ వారం కూడా సూచీలు నష్టాలనే మూటగట్టుకోవచ్చన్న అంచనాలున్నాయి. మంగళవారం ఎన్నికల ఫలితాలు రానుండటంతో ఒడిదొడుకులకూ వీలున్నదని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు ఈ వారం కూడా మార్కెట్లను నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 22,100 పాయింట్ల స్థాయి కీలకం. దీనికి దిగువన ముగిస్తే 21,900 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 23,000-23,200 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# హెచ్‌ఎంపీవీ కలకలం ఈ ఆహార పదార్థాలతో చెక్ పెట్టండిలా



హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఇండియాలోనూ కేసులు నమోదు అవుతున్నాయి. బెంగళూరు, అహ్మదాబాద్‌లో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదు కావడంతో.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ అవుతున్నాయి. అంతేకాకుండా హెచ్‌ఎంపీవీ వైరస్ నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..? రోగ నిరోధక శక్తిని పెంపొందించుకునేందుకు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలనే దానిపై డాక్టర్లు పలు సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఈ వైరస్‌ను ఎదుర్కోవాలంటే మన మెనూలో స్వల్ప మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. డైట్ ప్లాన్ తప్పనిసరిగా ఉండాలని చెబుతున్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో వైరల్ ఇన్‌ఫెక్షన్‌కు గురైన త్వరగా కోలుకోనే సామర్థ్యం ఉంటుందని చెబుతున్నారు.

**ఏయే ఆహార పదార్థాలు తీసుకోవాలంటే..?**

యాంటీ ఆక్సిడెంట్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. అంటే ఉసిరి, ఆరెంజ్, నిమ్మ, రెడ్ పెపర్ తీసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సీ పుష్కలంగా ఉంటుంది. ఆరెంజ్, నిమ్మలో కూడా విటమిన్ సీతో పాటు ఫ్లావినాయిడ్స్, లిమోనాయిడ్స్ ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. రెడ్ పెప్పర్‌లో విటమిన్ సీ, విటమిన్ బీ6, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. పసుపు, అల్లం, దాల్చిన చెక్క కూడా వైరల్ ఇన్‌ఫెక్షన్లకు మంచి మెడిసిన్‌గా పని చేస్తాయి. విటమిన్ డీ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహార పదార్థాలను కూడా తీసుకోవాలి. చేపలు, మష్రూమ్స్(పుట్టగొడుగులు), పాల ఉత్పత్తులు కూడా మంచివి. రెండు రోజులకు ఒకసారి దానిమ్మ తింటే మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళ గ్రీన్ టీ సేవించొచ్చు.

# జడిపిస్తున్న మరోవైరస్



నాన్నా పులి కథ అందరికీ తెలుసు! కానీ ఇప్పుడు అందరం నాన్నా.. వైరస్ కథ చూస్తున్నాం! ప్రపంచంలో ఏదో మూల ఏదో ఒక వైరస్ వ్యాప్తి ఎక్కువ అవగానే మరో ప్రళయం రాబోతుందనే స్థాయిలో సోషల్ మీడియా ప్రచారం చేస్తున్నది. ముందుగా వైరస్ పుట్టుపూర్వోత్తరాల గురించి తెలుసుకుందాం. వైరస్‌లు కొన్ని వేల సంవత్సరాల క్రితమే ఆవిర్భవించాయి. ఇవన్నీ వ్యాధి కారకాలే. అవి మొక్కల్లో, జంతువుల్లో, మానవుల్లో వ్యాధులను కలిగిస్తుంటాయి. కొన్ని వైరస్‌లు బాక్టీరియాలపైనా దాడి చేస్తాయి. అతిథేయి లేకుండా వైరస్ ప్రత్యుత్పత్తి కొనసాగించలేదు. వైరస్‌ను నిర్జీవజీవిగా వర్ణిస్తారు. దానికి జీవుల లక్షణాలు, నిర్జీవుల లక్షణాలు రెండూ ఉంటాయి. అతిథేయి దేహంలో జీవిగా, బయట నిర్జీవిగా మనుగడ సాగిస్తుంది. మానవులలో వైరస్ వ్యాధులు నియోలిథిక్ కాలం నుంచీ ఉన్నాయి. 12 వేల ఏండ్ల క్రితమే వైరస్‌లు మానవుల్లో వ్యాధిని కలిగించాయి. మనిషి పరిణామ క్రమంలో సంఘజీవిగా మారినప్పటి నుంచీ వైరస్ వ్యాధులు వ్యాప్తి చెందడం మొదలయింది. స్మాల్‌పాక్స్. మీజిల్స్ అతిప్రాచీనమైన వైరస్ వ్యాధులు. మనుషుల్లో వ్యాధి కారక వైరస్‌లు.. మొదట జంతువుల్లో లేదా పక్షులలో వ్యాధిని కలిగించే వైరస్‌లు (జునోటిక్/ ఏవియన్ వైరస్). 15వ శతాబ్దంలో ఇన్‌ఫ్లుయెంజా, ఫ్లూ వ్యాధులు లక్షలాదిమంది మరణాలకు కారణమయ్యాయి. ఇవే వ్యాధులు 17వ శతాబ్దంలోనూ విస్తృతంగా వ్యాప్తి చెందా యి. 18వ శతాబ్దంలో స్మాల్‌పాక్స్ వైరస్ ప్రపంచవ్యాప్తంగా విలయానికి కారణమైంది. 19వ శతాబ్దంలో వాక్సిన్స్ కనుగొన్న తరువాత స్మాల్‌పాక్స్‌ను అరికట్టగలిగాం. పోలియో, మీజిల్స్, ముంప్స్, రుబెల్లా వంటి వాళ్ళని నివారించగలిగాం. కానీ, కొత్త వైరస్‌లు పుట్టుకొస్తూ మానవాళికి కొత్త సవాళ్లను విసురుతూనే ఉన్నాయి. మానవ అభివృద్ధి జరిగిన కొద్దీ జీవన విధానంలో మార్పులు వస్తూ ఉన్నాయి. జనాభా పెరుగుదల, వాతావరణ మార్పులు, విస్తృత రవాణా సదుపాయాల వంటివి కొత్త వైరస్‌ల ఆవిర్భావం, వ్యాప్తికి కారణం అవుతున్నాయి. మానవాళి ప్రధానంగా జునోటిక్ వైరస్‌లు, ఇన్‌ఫ్లుయెంజా వైరస్‌లు, అర్బోవైరస్‌ల (కీటకాల నుంచి సంక్రమిస్తుంది) వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నది. 20, 21 శతాబ్దాలలో ఈ వైరస్‌ల నుంచి అనేక ప్రమాదాలు ఎదుర్కొన్నాం. పూనకం కలగజేసే ఇన్‌ఫ్లుయెంజాను ఉదాహరణగా తీసుకుంటే, 1899లో 2.5 లక్షల మరణాలు, 1918లో స్పానిష్ ఫ్లూగా రూపాంతరం చెంది 5 కోట్ల మరణాలు, 1950లో ఆసియన్ ఫ్లూగా 10 లక్షల మరణాలు, 2009లో స్వైన్ ఫ్లూ రూపంలో అనేక మరణాలకు కారణమైంది. అలాగే, ఎల్లో ఫీవర్ వైరస్ ప్రతి దశాబ్దంలోనూ విజృంభిస్తున్నది. 19వ శతాబ్దం మొదట్లో పుట్టుకొచ్చిన హెపటైటిస్ వైరస్ ఇప్పటికీ వ్యాధులను కలిగిస్తూనే ఉన్నది. ఇలా కొన్ని వేల సంవత్సరాలుగా వైరస్‌తో మానవుడు పోరు సలుపుతూనే ఉన్నాడు. ప్రపంచం ప్రస్తుతం జంతువుల నుంచి మానవులకు వ్యాప్తి చెందే శ్వాసకోశ వ్యాధికారక వైరస్‌ల నుంచి పెను ప్రమాదం ఎదుర్కొంటున్నది. అతి తీవ్ర శ్వాసకోశ వ్యాధులు (సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్) మానవులకు చాలా ప్రమాదకరంగా ఉంటున్నాయి. గతంలో వచ్చిన 'సార్స్','మెర్స్'తో పాటు 2019 లో వచ్చిన కొవిడ్-19 ప్రపంచాన్ని చిన్నాభిన్నం చేసింది. కోట్లాదిమంది మృతికి కారణమైంది. ఈ వైరస్ ప్రభావం నుంచి ప్రపంచం ఇప్పుడిపుడే కోలుకుంటున్నది. ప్రస్తుత కాలంలో ఏ కొత్త వైరస్ పేరు విన్నా మానవాళి ఆందోళనకు గురి అవుతున్నది. ఇప్పుడు చైనాలో మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోనిక్ వైరస్ (హెచ్‌ఎంపీవీ) కేసులు పెరగ్గానే ప్రపంచంలో అలజడి మొదలయింది. కానీ ఇది చాలా పాత వైరస్. 2001 లోనే దీనిని డచ్ శాస్త్రవేత్తలు గుర్తించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రపంచంలో అనేక దేశాలలో ఈ వైరస్ సోకినప్పటికీ మరణాలు ఎక్కువగా లేవు. ఎండమిక్ గానే ఉంది. ప్రస్తుతం కూడా అదే స్థాయిలో ఉంది. భారతదేశంలో కూడా వేర్వేరు ప్రాంతాల్లో హెచ్‌ఎంపీవీ వ్యాప్తిని 2008 నుంచి 2023 వరకు గమనించారు. అయితే, ఇక్కడ కూడా భారీ నష్టాన్ని ఏమీ కలిగించలేదు. ప్రధానంగా ఐదేండ్లలోపు పిల్లలు, వయోధికులు, ఇమ్యూనిటీ తక్కువగా ఉన్నవారిలో, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, శ్వాస సంబంధ వ్యాధులు ఉన్నవారిలో ఈ వైరస్ ప్రభావం ఎక్కువ. మిగిలిన వారిలో కేవలం జలుబు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వైరస్ యొక్క వ్యాధి లక్షణాలు, చికిత్స, నివారణ గురించి జనబాహుళ్యంలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా కొత్త వైరస్‌లు పుట్టుకొస్తూనే ఉంటాయి. మ్యుటేషన్స్, జెనెటిక్ షిఫ్ట్, స్పీసిస్ జంప్ వల్ల ఇలా జరుగుతుంది. ప్రతీ కొత్త వైరస్ ప్రమాదభరితం కాదు. కాకపోతే, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# చలికాలమంటే భయం!



మా అబ్బాయి వయసు అయిదేండ్లు. చలికాలం మొదలైందంటే చాలు జలుబు, దగ్గుతో బాధపడుతుంటాడు. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే నెబ్యులైజర్ వాడమన్నారు. వాడితే తగ్గిపోతుంది. ఇలా ఎండకాలం వచ్చేదాకా నెబ్యులైజర్ వాడాల్సి వస్తుంది. మిగతా కాలంలో బాగానే ఉంటాడు. ఈ సమస్యకు పరిష్కారం సూచించగలరు? మీ బిడ్డకు శ్వాసనాళాలు కుంచించుకుపోయే 'హైపర్ యాక్టివ్ ఎయిర్‌వే డిసీజ్' ఉండి ఉండొచ్చు. చల్లని వాతావరణం, దుమ్ము, కాలుష్యం, శ్వాస సంబంధమైన ఇన్ఫెక్షన్ల బారినపడినప్పుడు కొందరిలో శ్వాసనాళాలు కుంచించుకుపోతాయి. ఇలా జరిగినప్పుడు పిల్లల్లో పిల్లికూతల వంటి చప్పుడు వస్తుంది. ఇది పెద్దవాళ్లలో ఉండే ఆస్తమా లాగా ఉంటుంది. ఈ సమస్యకు నెబ్యులైజర్ ఉపశమనం కలిగిస్తుంది. బిడ్డకు పదేపదే ఇలా జరుగుతుంటే దీని నివారణ కోసం చికిత్స కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. ఇన్‌హేలర్ వాడాలి. మన సమాజంలో ఇన్‌హేలర్ వాడకం పట్ల అపోహలు, భయాలు ఉన్నాయి. ఇన్‌హేలర్ తక్కువ డోసులో సమస్య తీవ్రతను తగ్గిస్తుంది. మీ బాబుని శ్వాసకోశ నిపుణులకు చూపించండి. ప్రివెంటివ్ థెరపీ, ఇన్‌హేలర్ థెరపీ అవసరాన్ని బట్టి తీసుకోండి. ఏ కారణం వల్ల ఈ సమస్య వస్తుందో గుర్తించడం అన్నిటికన్నా ముఖ్యమైన విషయం. సమస్యకు కారణం తెలిస్తే పిల్లల్ని దానికి దూరంగా ఉంచితే అది పరిష్కారమైనట్టే. డైరీ పెట్టుకుని ఎప్పుడు ఇబ్బంది పడుతున్నాడు? ఎంత తీవ్రంగా ఉంది? మందు ఇస్తే, దాని ప్రభావాన్ని రాస్తూ పోవాలి. అలాగే ఎదుగుదల ఎలా ఉందో కూడా రాయాలి. పెరుగుతున్న వాతావరణ కాలుష్యం కూడా దీనికి కారణం కావొచ్చు. మీ బిడ్డ సమస్య ఆస్తమా అయి ఉండొచ్చు. మీ ఇంట్లో ఎవరికైనా ఎలర్జీ, ఆస్తమా వంటి లక్షణాలు ఉన్నదీ, లేనిదీ చెప్పలేదు. ఆస్తమా అంటే చాలామంది భయపడతారు. పద్ధతి ప్రకారం వైద్యం చేస్తే ఆస్తమాను తగ్గించవచ్చు. ఇప్పుడు మీరు రెండు ముఖ్యమైన పనులు చేయాలి. బిడ్డకు పోషకాహారం ఇవ్వడం ద్వారా ఈ అనారోగ్య సమస్యను తట్టుకునేలా సిద్ధం చేయడం మొదటిది. పిల్లల శ్వాసకోశ వైద్యులు సూచించిన మందులు, ఇన్‌హేలర్ వాడటం రెండోది. వీటివల్ల కొంత ఉపశమనం లభించవచ్చు.

# దగాకోరు ప్రభుత్వం దిక్కుమాలిన పాలన



'ముందు దగా వెనుక దగా కుడి ఎడమల దగా దగా'.. మహా కవి శ్రీశ్రీ చెప్పిన మాటలు రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి అద్దం పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు సాయం, కౌలు రైతులకు సాయం, ప్రతి పంటకు బోనస్ లాంటి ఎన్నో హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది. ఏడాది కాలంగా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గంగా ఉన్నది. రూ. 2 లక్షల రుణమాఫీని డిసెంబర్ 9న మొదటి సంతకంతో ప్రారంభిస్తానని చెప్పి మాట తప్పి రేవంత్ సర్కారు మోసం చేసింది. రుణమాఫీపై నాన్చివేత వైఖరిని బీఆర్‌ఎస్ గట్టిగా ఎండగట్టడంతో దిగొచ్చిన ప్రభుత్వం ఆగస్ట్ 15 లోగా పూర్తి చేస్తామని రాష్ట్రంలోని అందరి దేవుళ్లపైనా ఒట్టు వేసి ప్రజల సెంటిమెంట్‌ను వాడుకొని పార్లమెంట్ ఎన్నికల్లో గట్టెక్కింది. హరీశ్‌రావు సవాలు తర్వాత రుణమాఫీకి సవా లక్ష కండిషన్లు పెట్టడంతోపాటు రూ. 31 వేల కోట్లకు కుదించి, బడ్జెట్‌లో రూ. 26 వేల కోట్లు ప్రతిపాదించి కేవలం రూ. 20.16 వేల కోట్లను 25.35 లక్షల రైతులకు మాత్రమే మాఫీచేసి రుణమాఫీ అయిపోయిందని కాంగ్రెస్ దబాయిస్తున్నది. ఇక, రెండో మోసం బోనస్. వరి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరకు, జొన్నలు వంటి 10 పంటలకు మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది. ఆ హామీ బోగస్‌గా మారింది. తొలుత అన్ని వడ్లకు ఇస్తామని చెప్పి, ఇప్పుడు సన్నాలకేనని కోతలు పెట్టింది. వానకాలంలో 156 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అయితే, ప్రభుత్వం కొనుగోలు చేసింది 50 లక్షల టన్నులే. పండిన ధాన్యంలో 30 శాతం కొనుగోలు చేసి బోనస్ అమలు చేశామని గొప్పలు చెప్పుకున్నది. రైతు భరోసా రైతులకు తీరని వ్యథగా మారింది. ఎకరానికి రైతులకు, కౌలు రైతులకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున పెట్టుబడి సాయంగా ఇస్తామని హామీ ఇచ్చి 2024 మొత్తం ఇవ్వకుండానే ఎగ్గొట్టింది. 2023లో యాసంగి అక్టోబర్‌లో అప్పటి కేటీఆర్ ప్రభుత్వం ఇచ్చేందుకు ప్రయత్నిస్తే ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు చేసి ఇవ్వకుండా అడ్డుకున్నది. ఏడాదిగా రెండు పంటలకు రైతుభరోసా ఇవ్వలేదు. ఇప్పుడేమో ఎకరానికి రూ. 12 వేలు మాత్రమే, అదికూడా సాగు యోగ్యత కలిగిన భూమికి మాత్రమే ఇస్తామని ప్రభుత్వం చెప్తున్నది. కేసీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాల వల్ల రాష్ట్రంలో వానకాలంలో సాగునీటి లభ్యత పుష్కలంగా ఉండటంతో 136 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేశారు. అయితే, యాసంగిలో నీటి కొరతతో సాగు 60 లక్షల ఎకరాలకు మాత్రమే పరిమితమై పోయిం ది. మిగిలిన 76 లక్షల ఎకరాలు సాగు యోగ్యమైనా నీళ్ల కొరతతో సాగు కాలేదు. కాబట్టి ప్రభు త్వం 136 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇస్తుం దా? లేదంటే 60 లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చి 76 లక్షలకు ఎగ్గొడుతుందా? అన్నది చూడాలి. 2024లో ఎకరానికి రూ.17,500 చొప్పున రైతులకు బాకీపడిన సొమ్మును ఎప్పుడు చెల్లిస్తారని ప్రశ్నించిన కేటీఆర్ నోరు మూయించడానికి, నిర్బంధించడానికి కుట్రలకు తెరలేపారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ మరో హామీనిచ్చినా ఇప్పటి వరకు భూమి లేని రైతు కూలీలు ఎంతమంది ఉన్నారో తెలుసుకొనే ప్రయత్నం కూడా చేయలేదు. ఇచ్చిన హామీని అమలు చేయాలన్న చిత్తశుద్ధి లేకపోవడమే ఈ పరిస్థితికి కారణం. ఆరు గ్యారెంటీల్లో ముఖ్యమైన అంశం పట్ల కూడా కనీసం ఆలోచన లేకపోవడం నిరుపేదలపై కాంగ్రెస్‌కు ఉన్న కపట ప్రేమకు నిదర్శనం. కూలీలకు రూ. 12 వేలు ఇస్తామని డిసెంబర్ 28న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క హడావుడిగా ప్రకటించారు. దీంతో సీఎంకు కోపం వచ్చినట్టుగా ఉంది. అందుకే రైతు కూలీ పథకాన్ని జనవరి 26 తర్వాత అమలు చేయాలని నిర్ణయించారు. దీనికి ఎలాంటి విధివిధానాలు ప్రకటించకపోవడం అనుమానాలకు తావిస్తున్నది. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ ఏడాది దాటినా ఒక్క దానినీ సంపూర్ణంగా అమలు చేయలేదు. ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యమకారులకు ఇంటి స్థలం, మహిళలకు రూ. 2,500 భృతి, రూ. 4 వేల పెన్షన్ వంటి హామీలు మొదలే కాలేదు. కల్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం జాడే లేదు. 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, అమరవీరుల కుటుంబాలకు పెన్షన్, ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ, రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రయోజనాలు, అంగన్వాడీ, ఆశ, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల జీతాల పెంపు, కామారెడ్డి, వరంగల్ డిక్లరేషన్ మొదలగునవి కనుచూపు మేరలో లేవు కూడా. కేసీఆర్ ప్రభుత్వం దరఖాస్తు, దస్కత్ లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేసింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉద్యమ సమయంలో గుర్తించిన కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రజల ఆకాంక్షలనే ప్రభుత్వ అజెండాగా మార్చి పదేండ్ల వికాసంపైనే దృష్టిసారించి రాష్ట్రాన్ని పరుగులు పెట్టించారు. అయితే, కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలంలోనే వికాసాన్ని విధ్వంసంగా మార్చింది. కేసీఆర్ ఆనవాళ్లను తుడిచేస్తామని చెప్తూ ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నది. చివరికి తెలంగాణ అస్తిత్వంపై చేసిన వికృత రాజకీయం వికటించి తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురైంది. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు, బతుకమ్మ మాయం, కాకతీయ, చార్మినార్ చిహ్నాల మార్పు వంటి వాటిని బీఆర్‌ఎస్ వ్యతిరేకులు సైతం జీర్ణించుకోలేకపోయారు. ఇటీవల కేటీఆర్ చెప్పినట్టు ప్రతిరోజూ ప్రభుత్వ విధానాలపై పోరాటం చేయాల్సిన స్థితిని రేవంత్‌రెడ్డి స్వయంగా కల్పిస్తున్నారు. ప్రతిపక్ష పాత్రను సమర్థంగా పోషించి ప్రజల పక్షా నిలిచి రాజీలేని పోరాటాలు చేసి విజయం సాధించడం బీఆర్‌ఎస్ ముందున్న కర్తవ్యం. నిర్బంధాలు, అరెస్టులు, జైళ్లు, ఉద్యమాలు బీఆర్‌ఎస్‌కు కొత్త కాదు. 14 ఏండ్లు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సుదీర్ఘ లక్ష్యాన్ని ఛేదించి జాతీయ పార్టీల మనుగడకే ప్రమాద ఘంటికలు మోగించిన బీఆర్‌ఎస్ అన్ని అడ్డంకులను ఎదుర్కొని అజేయంగా విజయం వైపు అడుగులు వేస్తున్నది.

## చలికాలంలో వెచ్చగా ఉండాలా

# అయితే రోజూ లవంగాలను తినండి



చలికాలం మరింత ముందుకు సాగింది. అనేక చోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. దీంతో చలి నుంచి తమను తాము రక్షించుకునేందుకు చాలా మంది అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. చలికాలంలో చలి నుంచి రక్షణగా ఉండేందుకు చాలా మంది ఉన్ని దుస్తులను ధరిస్తుంటారు. అలాగే తీసుకునే ఆహారంలోనూ అనేక మార్పులు చేస్తుంటారు. అయితే చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడంలో పలు ఆహారాలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. వాటిల్లో లవంగాలు కూడా ఒకటి. లవంగాలనుఈ సీజన్‌లో తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అలాగే లవంగాలను తినడం వల్ల మనకు పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కనుక ఈ సీజన్‌లో లవంగాలను తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

**కాళ్లు, చేతులు కూడా..**

చలికాలంలో మనం శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే వస్త్రాలను ధరిస్తుంటాం. అయినప్పటికీ మన కాళ్లు, చేతులు చల్లగా మారుతుంటాయి. న్యూట్రిషనిస్టులు చెబుతున్న ప్రకారం మన శరీరంలో రక్త సరఫరా లేనందువల్లే కాళ్లు, చేతులు చల్లగా ఉంటాయట. అందుకనే మిగిలిన శరీరం మొత్తం వెచ్చగా ఉన్నప్పటికీ కాళు ్లు, చేతులు చల్లగా ఉంటాయి. అయితే లవంగాలను తినడం వల్ల కాళ్లు, చేతులను కూడా పూర్తిగా వెచ్చగా ఉంచుకోవచ్చు. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చలికాలంలో కచ్చితంగా లవంగాలను ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. లవంగాలను తినడం వల్ల శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో కాళ్లు, చేతులకు రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా ఆయా భాగాలు కూడా వేడిగా ఉంటాయి. లవంగాల్లో యూజినాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది రక్తనాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా పెరుగుతుంది. ఫలితంగా చల్లగా ఉండే చేతులు, కాళ్లు కూడా వెచ్చగా మారుతాయి. ఇక లవంగాలను తినడం వల్ల పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

**యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ..**

లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చాలా శక్తివంతమైనవి. ఫ్రీ ర్యాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు నొప్పి, దగ్గు నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. లవంగాలలో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జెర్మిసైడల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోట్లో ఉండే పుండ్లు కూడా తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. విరేచనం సాఫీగా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.

**అధిక బరువు తగ్గుతారు..**

లవంగాలను తినడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. లవంగాలను తింటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. లవంగాలు మన చర్మానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో చర్మం మృదువుగా మారి మెరుస్తుంది. అదేవిధంగా జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, మలబద్ధకం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా లవంగాలతో మనం ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.

# షుగర్ ఉన్నవారు రాత్రిపూట ఎన్ని చపాతీలను తింటే మంచిది



ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికే షుగర్ వ్యాధి వచ్చేది. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా టైప్ 2 డయాబెటిస్ బారిన పడుతున్నారు. అయితే డయాబెటిస్ రాగానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు. షుగర్ కంట్రోల్ లో ఉంటే దీర్ఘకాలం పాటు జీవించవచ్చని అంటున్నారు. అయితే డయాబెటిస్ కంట్రోల్ అవ్వాలంటే డాక్టర్లు ఇచ్చే మందులను తప్పనిసరిగా క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. దీంతోపాటు రోజుకు తగినంత నిద్ర పోవాలి. నీళ్లను తాగాలి. అదేవిధంగా డైట్‌ను కూడా పాటించాల్సి ఉంటుంది. డయాబెటిస్ వచ్చిన వారు ఏ ఆహారాన్ని పడితే దాన్ని తినకూడదు.

**బరువు తగ్గాలి..**

షుగర్ వ్యాధి ఉన్నవారు తీసుకునే ఆహారం విషయంలో అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా బరువును తగ్గించుకోవాలి. దీంతో ఆటోమేటిగ్గా షుగర్ కూడా కంట్రోల్ అవుతుంది. అయితే బరువు తగ్గడంతోపాటు ఆ బరువు నియంత్రణలో ఉండేలా చూడాలి. దీంతో షుగర్ లెవల్స్ ఎప్పటికీ పెరగకుండా ఉంటాయి. దీనికి గాను ఎప్పటికీ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా బరువును పెంచే ఆహారాలను తినకూడదు. ఇవి షుగర్ లెవల్స్‌ను కూడా పెంచుతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. షుగర్ ఉన్నవారు ఆహారం విషయంలో మాత్రం అనేక జాగ్రత్తలను పాటించాల్సిందే. లేదంటే షుగర్ కంట్రోల్ అవదు.

**పుల్కా మాదిరిగా చేసి తినాలి..**

ఇక డయాబెటిస్ ఉన్నవారు చపాతీలను తినాలని సూచిస్తుంటారు. ఎందుకంటే రైస్‌తో పోలిస్తే చపాతీల గ్లైసీమిక్ ఇండెక్స్ కాస్త తక్కువగా ఉంటుంది. పైగా గోధుమ పిండిలో ఫైబర్ ఉంటుంది కనుక చపాతీలను తింటే అంత త్వరగా షుగర్ లెవల్స్ పెరగవు. అందువల్లనే చాలా మంది రాత్రి పూట భోజనంలో అన్నంకు బదులుగా చపాతీలను తింటుంటారు. బరువు తగ్గాలనుకునే వారు కూడా తమ డైట్‌లో చపాతీలను చేర్చుకుంటారు. రాత్రి పూట రెండు చపాతీలను నూనె లేకుండా పుల్కా మాదిరిగా కాల్చుకుని తింటే ఎంతో మేలు జరుగుతుంది. అయితే రాత్రి పూట ఎన్ని చపాతీలను తినాలని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు నిపుణులు ఏమని సమాధానం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎన్ని చపాతీలు తినాలంటే..?**

చపాతీల్లో అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. వీటిల్లో ఫైబర్ ఉంటుంది కనుక వీటిని తింటే జీర్ణక్రియ కూడా మెరుగు పడుతుంది. అయితే రాత్రి పూట 30 నుంచి 50 గ్రాముల మేర పిండి పదార్థాలు లభిస్తే చాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంటే మీడియం సైజ్ ఉన్న చపాతీలు అయితే 2 లేదా 3 చాలు. పెద్దవి అయితే 2 చాలు అని వైద్యులు చెబుతున్నారు. ఇలా చపాతీలను తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, దీంతోపాటు షుగర్ లెవల్స్ కూడా తగ్గుతాయని అంటున్నారు. అయితే కొందరు అన్నం మానేస్తున్నామని చెప్పి చపాతీలను అధికంగా తింటారు. ఇలా చేసినా కూడా అనర్థమేనట. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరుగుతాయని అంటున్నారు. కనుక రాత్రి పూట

## రూ.6999లకే మోటో జీ 05 స్మార్ట్ ఫోన్ ఇవీ స్పెషికేషన్స్



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మోటరోలా తన మోటో జీ05 ఫోన్‌ను భారత్ మార్కెట్లో మంగళవారం ఆవిష్కరించింది. మీడియాటెక్ హెలియో జీ68 ఎస్వోసీ ప్రాసెసర్ ఉంటుది. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంటుంది. 50 -మెగా పిక్సెల్స్ మెయిన్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ చేయడానికి 8- మెగాపిక్సెల్ కెమెరా ఉంటుంది. మోటో జీ05 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.6,999లకు సొంతం చేసుకోవచ్చు. ఫ్లిప్‌కార్ట్, మోటరోలాఇండియా. వెబ్ సైట్ ద్వారా సొంతం చేసుకోవచ్చు. ఈ నెల 13 నుంచి ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్లలో లభిస్తాయి. ఫారెస్ట్ గ్రీన్, ఫ్లమ్ రెడ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. రిలయన్స్ జియో యూజర్లు కొనుగోలు చేస్తే రూ.2,000 క్యాష్ బ్యాక్, రూ.3000 వరకూ అదనపు ఓచర్ బెనిఫిట్లు, జియో యూజర్లు రూ.449 ప్రీపెయిడ్ ప్లాన్ పొందొచ్చు. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ ప్రొటెక్షన్ ఉంటాయి. మీడియాటెక్ హెలియో జీ81 ఎక్స్‌ట్రీమ్ ఎస్వోసీపై పని చేస్తుంది. వర్చువల్ ర్యామ్ మరో 12 జీబీ పొడిగించుకోవచ్చు. కానీ ఫోన్ స్టోరేజీ మైక్రో ఎస్డీ కార్డు సాయంతో ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు.ఆండ్రాయిడ్ 15 బేస్డ్ హెల్లో యూఐ స్కిన్ వర్షన్ పై పని చేస్తుందీ ఫోన్. మోటో జీ05 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 1000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్‌తోపాటు 6.67 అంగుళాల హెచ్‌డీం (720ఐ1612 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రీన్ ఉంటుంది. 50- మెగా పిక్సెల్ మెయిన్ రేర్ కెమెరా విత్ క్వాడ్ పిక్సెల్ టెక్నాలజీ, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8- మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. మోటో జీ05 ఫోన్ 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5200 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. డ్యుయల్ 4జీ ఎల్‌టీఈ, బ్లూటూత్ 5.0, ఎఫ్ఎం రేడియో, జీపీఎస్, ఏ-జీపీఎస్,గ్లోనాస్ గెలీలియో, వై-ఫై, 3.5ఎంఎం ఆడియో జాక్స్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ ఉంటుంది. సెక్యూరిటీకోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి.

## నష్టాలకు బ్రేక్.. స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఎంహెచ్‌పీవీ వైరస్ నేపథ్యంలో నిన్న భారీ నష్టపోయిన సూచీలు మంగళవారం కోలుకున్నాయి. వైరస్‌తో ఎలాంటి ఆందోళనలు పడాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు సూచించిన వేళ.. మార్కెట్లు కాస్త కోలుకున్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే.. సెన్సెక్స్ 78,019.80 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ప్రారంభంలోనే 422 పాయింట్లకుపైగా పెరిగింది. ఆ తర్వాత చివరి వరకు మార్కెట్లు లాభాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో 77,925.09 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 78,452.74 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 234.12 పాయింట్ల లాభంతో 78,199.11 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 91.85 పెరిగి.. 23,707.90 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,527 షేర్లు పెరగ్గా.. మరో 1,286 షేర్లు తగ్గుముఖం పట్టాయి. నిఫ్టీలో ఓఎన్‌జీసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, రిలయన్స్ ఇండస్ట్రీస్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. హెచ్‌సీఎల్ టెక్, టీసీఎస్, ఐషర్ మోటార్స్, హీరో మోటోకార్ప్, ట్రెంట్ నష్టపోయాయి. సెక్టార్లలో ఐటి మినహా, ఆయిల్, గ్యాస్, రియాల్టీ, ఎనర్జీ, బ్యాంక్, మెటల్, ఫార్మా సూచీలు 0.5 నుంచి ఒకశాతం వరకు లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం, బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.7 శాతం వరకు పెరిగాయి..

## 80 వేల దిగువకు పుత్తడి



బంగారం ధరలు శాంతించాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర 80 వేల దిగువకు పడిపోయింది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర సోమవారం ఒకేరోజు రూ.700 తగ్గి రూ.79 వేలకు తగ్గినట్లు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. కానీ, వెండి మాత్రం రూ.300 పెరిగి రూ.90,700గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర స్వల్పంగా పెరిగి 2,659.60 డాలర్లకు చేరుకోగా, వెండి 30 డాలర్ల వద్ద కొనసాగుతున్నది.

## ఆర్బీఐ చేతికి 8 టన్నుల గోల్డ్



వివిధ దేశాల్లోని కేంద్రబ్యాంకులు వ్యూహాత్మకంగా పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. గతేడాది నవంబర్ నెలలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంక్‌లు 53 టన్నుల గోల్డ్‌ను కొనుగోలు చేశాయి. దీంట్లో రిజర్వుబ్యాంక్ 8 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. యుద్ధాలు, అధిక ద్రవ్యోల్బణం, ఇతర సవాళ్లను అధిగమించడానికి ఆయా సెంట్రల్ బ్యాంకులను పసిడి నిల్వలను పెంచుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయి.

# ఇక వెండి ఆభరణాలపై కూడా హాల్‌మార్కింగ్!

### ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న కేంద్రం



వెండిపై కూడా హాల్‌మార్కింగ్‌కు సిద్ధమవుతున్నది కేంద్ర ప్రభుత్వం. ఇప్పటికే బంగారు, ఆభరణాలపై హాల్‌మార్కింగ్ విజయవంతంగా పూర్తికావడంతో కన్స్యూమర్ల నుంచి వస్తున్న డిమాండ్‌తో వెండితోపాటు వెండి కళాఖండాలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీంతో వీటిపై కూడా హాల్‌మార్కింగ్‌ను బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అమలు చేయాలని కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోష్ సూచించారు. వినియోగదారుల నుంచి డిమాండ్ అధికంగా వస్తున్నదని, దీనిని వెంటనే అమలులోకి తేవాలని 78వ బీఐఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఈ దిశగా పనులు ప్రారంభమయ్యాయని, బీఐఎస్ ద్వారా వాటాదారులతో సంప్రదింపులు, సాధ్యాసాధ్యాలపై పరిశీలించిన తర్వాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి వ్యాఖ్యానించారు. వెండిపై హాల్‌మార్కింగ్‌పై వాటాదారుల నుంచి, అటు కన్స్యూమర్, ఆర్నమెంట్ డీలర్ల నుంచి సమాచారాన్ని సేకరించాలని బీఐఎస్‌కు మంత్రి సూచించారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఆభరణాల్లో 90 శాతం హాల్‌మార్కింగ్ కలిగినవని, 44.28 కోట్ల బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్‌తో తయారైనవి అమ్ముడయ్యాయని మంత్రి చెప్పారు. దీనిపై బీఐఎస్ డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో వెండిపై హాల్‌మార్కింగ్‌ను అమలులోకి తేవడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. వెండి నాణ్యతను గుర్తించే విధానంపై ఇప్పటికే పలుదఫాలుగా చర్చలు జరిపినట్లు, ఆరు డిజిట్ అల్ఫాన్యూమెరిక్ కోడ్ కలిగిన నంబర్‌ను ప్రింటింగ్ వేసి ఇవ్వనున్నట్లు చెప్పారు. జూన్ 2021లో ప్రవేశపెట్టిన గోల్డ్ హాల్‌మార్కింగ్ విజయవంతంగా అమలు చేయబడుతున్నదని, ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 361 జిల్లాలను కవర్ చేయగలిగామన్నారు.

# మారుతి కార్లపై 2 లక్షల రాయితీ



### ఫ్రాంక్స్, బాలెనో, జిమ్నీ, విటారాలపై ఈ డిస్కౌంట్లు

కార్ల తయారీలో అగ్రగామి సంస్థ మారుతి సుజుకీ కొనుగోలుదారులకు శుభవార్తను అందించింది. ఒకవైపు ధరలు పెంచుతూనే మరోవైపు ఎంపిక చేసిన మాడళ్లపై ప్రత్యేక రాయితీలను ప్రకటించింది. నూతన సంవత్సరంలో నెక్సా షోరూంలో పలు మాడళ్లను కొనుగోలు చేసిన వారికి రూ.2.5 లక్షల వరకు రాయితీ పొందవచ్చునని సూచించింది. ప్రీమియం వాహనాలను విక్రయించడానికి ఈ ప్రత్యేక షోరూంలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వీటిలో ఫ్రాంక్స్, బాలెనో, జిమ్నీ, విటారా మాడళ్లు ఉన్నాయి. వీటి వివరాలు..

**ఎక్స్‌ఎల్6పై రూ.50 వేల రాయితీ**

ప్రీమియం మల్టీపర్పస్ వాహనమైన ఎక్స్‌ఎల్6ని రూ.50 వేల వరకు తగ్గింపు ధరతో విక్రయిస్తున్నది. దీంట్లో స్క్రాపింగ్ బోనస్ కింద రూ.25 వేలు, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.20 వేలు ఇస్తున్నది. ఈ ఆఫర్లు పెట్రోల్, సీఎన్‌జీ మాడళ్లకు మాత్రమే వర్తించనున్నదని, డీజిల్ వాహనానికి వర్తించని స్పష్టంచేసింది.

**బాలెనోపై 90 వేల డిస్కౌంట్**

బాలెనో కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి సంస్థ ఏకంగా ఈ వాహనంపై రూ.90 వేల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.40 వేలు, ఇతర రాయితీల కింద మరో రూ.20 వేలు అందిస్తున్నది. అలాగే ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.20 వేలు ఇస్తున్నది.

**ఇగ్నిస్‌పై 90 వేలు..**

ఇగ్నిస్ మాడల్‌పై రూ.75 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.45 వేలు, ఎక్స్ఛేంజ్ బోనస్ కింద రూ.15 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.30 వేలు, కార్పొరేట్ రాయితీ కింద మరో రూ.2,100 రాయితీ ఇస్తున్నది.

**గ్రాండ్ విటారాపై 1.18 లక్షలు**

గ్రాండ్ విటారాపై రూ.1.18 లక్షల వరకు డిస్కౌంట్ కల్పిస్తున్నది సంస్థ. దీంట్లో కన్స్యూమర్ డిస్కౌంట్ కింద రూ.65 వేలు, స్క్రాపింగ్ బోనస్ కింద రూ.50 వేలు, కార్పొరేట్ బోనస్ కింద మరో రూ.3,100 ఇస్తున్నది.

**జిమ్నీపై రూ.1.9 లక్షలు**

జిమ్నీ మాడల్‌పై రూ.1.9 లక్షల వరకు తగ్గింపు ధరతో మారుతి విక్రయిస్తున్నది.

**ఇన్విక్టోపై రూ.2.15 లక్షలు రాయితీ**

మారుతి మాడళ్లలో అత్యధికంగా ఇన్విక్టో మాడల్‌పై రూ. 2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నది. దీంట్లో ఎక్స్ఛేంజ్ బోనస్ కింద లక్ష రూపాయలు డిస్కౌంట్ కల్పించిన సంస్థ..స్క్రాపింగ్ బోనస్ కింద మరో లక్ష రూపాయలు రాయితీ కల్పిస్తున్నది.

# మార్కెట్లను ముంచిన వైరస్

### భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్లు

### సెన్సెక్స్ 1,258, నిఫ్టీ 388 పాయింట్ల పతనం

దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు నమోదుకావడంతో సూచీలు అమ్మకాలు ఒత్తిడికి గురయ్యాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో కార్పొరేట్ల నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు ప్రకటించే అవకాశాలుండటంతోపాటు ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన బలహీన సంకేతాలకు తోడు, విదేశీ మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపడం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి. వరుసగా రెండోరోజు 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 78 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. ఇంట్రాడేలో 1,441 పాయింట్లు నష్టపోయి 77,781 పాయింట్ల వద్దకు చేరుకున్న సూచీ చివరకు ఇదే ట్రెండ్‌ను కొనసాగించింది. మార్కెట్ ముగిసే సమయానికి 1,258.12 పాయింట్లు లేదా 1.59 శాతం నష్టపోయి 77,964.99 వద్ద ముగిసింది. మరోసూచీ నిఫ్టీ కూడా 24 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. చివరకు 388.70 పాయింట్లు లేదా 1.62 శాతం నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది.

**తొలిరోజే స్టాండర్డ్ గ్లాస్ జోరు**

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీవో తొలిరోజే మదుపరుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రారంభించిన నిమిషాల్లోనే కంపెనీ షేర్లు అమ్ముడైపోగా, తొలిరోజు 13.32 రెట్లు అధికంగా బిడ్డింగ్ దాఖలయ్యాయి. ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో 2,08,29,567 షేర్లను అమ్మకానికి పెట్టగా, వీటికి 27,75,00,862 షేర్ల బిడ్డింగ్ దాఖల్యయాయి.

టాటా స్టీల్, ఎన్‌టీపీసీ, కొటక్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, అదానీపోర్ట్స్‌లు మూడు శాతానికి పైగా నష్టపోయాయి.

వీటితోపాటు జొమాటో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఐటీసీ, రిలయన్స్, మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, నెస్లె, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, టాటామోటర్స్, మారుతి, ఎల్అండ్‌టీ, హెచ్‌యూఎల్, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, టీసీఎస్, ఐసీఐసీఐ, ఇన్ఫోసిస్‌లు నష్టపోయాయి.

కేవలం టైటాన్, హెచ్‌సీఎల్‌టెక్నాలజీ షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి.

3,474 సూచీలు నష్టపోగా, 656 సూచీలు లాభాల్లో ముగిశాయి. కేవలం 114 షేర్లు యథాతథంగా ట్రేడయ్యాయి.

బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 3.17 శాతం, మిడ్‌క్యాప్ 2.44 శాతం నష్టపోయాయి.

రంగాలవారీగా చూస్తే యుటిలిటీ అత్యధికంగా 4.16 శాతం నష్టపోగా, పవర్ 3.73 శాతం, సర్వీసెస్ 3.45 శాతం, మెటల్ 3.15 శాతం, ఆయిల్అండ్‌గ్యాస్ 3.15 శాతం, ఎనర్జీ 3.03 శాతం, ఇండస్ట్రీయల్స్ 2.97 శాతం, కమోడిటీస్ 2.74 శాతం చొప్పున పతనం చెందాయి.

ఎఫ్ఐఐలు రూ.2,575 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు.

పతనానికి కారణాలు ఇవే..

హ్యూమన్ మెటానియా వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదు కావడం

దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ఐఐల అమ్మకాల కొనసాగుతుండటం.

ఆసియా మార్కెట్ల నుంచి వచ్చిన బలహీన సంకేతాలు

మూడో త్రైమాసికంలో కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు



**11 లక్షల కోట్ల సంపద ఆవిరి**

స్టాక్ మార్కెట్ల భారీ నష్టాలతో మదుపరులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. గత కొన్ని రోజులుగా లాభాలతో కళకళలాడిన మదుపరుల్లో ఉత్సాహం వైరస్ దెబ్బకు ఆవిరైపోయింది. దీంతో అమ్మకాల బటన్ నొక్కడంతో సోమవారం ఒకేరోజు 10 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. సూచీల భారీనష్టంతో బీఎస్ఈలో లిట్కాస్టెన సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ విలువ రూ.10,98,723.54 కోట్లు కరిగిపోయి రూ.4,38,79,406.58 కోట్లు(5.11 ట్రిలియన్ డాలర్లు) పడిపోయింది.

# వెయ్యి కోట్లతో చిప్‌ల తయారీ కేంద్రం

### రాష్ట్రంలో ఏర్పాటుచేయడానికి ముందుకొచ్చిన పీటీడబ్ల్యూ



సెమీకండక్టర్ పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలు, ఆటోమేషన్ పరికరాల తయారీ సంస్థ పీటీడబ్ల్యూ..హైదరాబాద్‌లో రూ.1,000 కోట్ల పెట్టుబడితో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయతలపెట్టిన ఉత్పాదక కేంద్రం మొదటి దశకు తాము సిద్ధంగా ఉన్నట్లు పీటీడబ్ల్యూ ఆసియా విభాగ ఎండీ టార్ స్టెన్ సెయ్ ఫ్రైడ్ పేర్కొన్నారు. ఈ యూనిట్ ఏర్పాటునకు సంబంధించి సోమవారం సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో ప్రత్యేకంగా సమావేశమై వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సెమీ కండక్టర్(చిప్)ల తయారీ, దాని అనుబంధ పరిశ్రమలకు అనుకూల వాతావరణం హైదరాబాద్‌లో ఉన్నదని వెల్లడించారు. పరిశ్రమ ఏర్పాటు చేసే పక్షంలో ప్రభుత్వ విధానాల ప్రకారం రాయితీలు, ప్రోత్సాహకాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఇకడ నైపుణ్యం కలిగిన మానవ వనరులకు కొదవ లేదని, సరైన ప్రతిపాదనలతో వస్తే తమ ఆహ్వానం ఎప్పటికీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సంస్థ స్థానిక భాగస్వామి బార్ ట్రానిక్స్ ఎండీ విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710